ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్త వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 29 జనవరి 2026 | Thursday 29 january 2026 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
సంపుటి: 27 సంచిక: 270 | Vol.No 27 Issue No .270 | www.visionandhra.in

## వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



న్యూఢిల్లీ,జనవరి28 : దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి మిగతా 2లో..



## మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- విమాన ప్రమాదంలో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి

ముంబై,జనవరి 28 : మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

- అధికారులతో మాట్లాడిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జనవరి28 :మేడారం మహాజాతరకు లక్షలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మిగతా 2లో..

## బోధనలో నాణ్యత పెరగాలి

- ప్రతి విద్యాసంస్థలో మెరుగైన బోధన
- విద్యాశాఖ పై ఉన్నతాధికారులతో సిఎస్ సమీక్ష



హైదరాబాద్,జనవరి28 :ప్రభుత్వ పాఠశాలలు, విద్యా సంస్థలలో బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాల స్థాయి వరకు ప్రతి విద్యా సంస్థలోను మెరుగైన మిగతా 2లో..



## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

- రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు
- రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
- క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
- రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,జనవరి28 :ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ్గ÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ్గ÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు. విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి మిగతా 2లో..

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

- ఆదివాసులు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



ములుగు,జనవరి28 : సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు మిగతా 2లో..

## నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

- రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి అడ్లూరి విజ్ఞప్తి మేరకు రాక



హైదరాబాద్,జనవరి28 : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ధి గాంచిన సమ్మక్క సారలక్క జాతరకు గురువారం కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జుయల్ ఓరం గారు పాల్గొని పూజలు నిర్వహించనున్నారు. ఇటీవల హైదరాబాద్ మిగతా 2లో..

## ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. మొత్తం 35 అంశాలపై చర్చ

- పిపిపి మోడల్‌లో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ
- టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల రుణ గ్యారెంటీ
- అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం
- డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం
- టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ
- అమరావతి పరిధిలో భూములులేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్లు
- అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్



అమరావతి,జనవరి 28 : ఏపీ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు. సీఎం చంద్రబాబు మిగతా 2లో..

## చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు

- రూ.251 కోట్లతో మహాజాతర అభివృద్ధి పనులు.
- రద్దీని తట్టుకునే క్యూ లైన్లు, శాశ్వత గద్దెలు, ఆధునిక వసతులు
- ప్లాస్టిక్ రహితంగా గద్దెల పరిసరాలు



హైదరాబాద్,జనవరి28 : ఆసియా ఖండంలోనే అతిపెద్ద ఆదివాసీ జాతరగా గుర్తింపు పొందిన శ్రీ సమ్మక్క-సారలమ్మ మేడారం మహాజాతర-2026ను చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం విస్తృత స్థాయిలో శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టింది. మొత్తం రూ.251 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులు పూర్తి అయ్యి భక్తుల మన్ననలు పొందుతున్నాయ్. భక్తుల సర్వత్ర ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు మాఘ పౌర్ణమి సందర్భంగా జరిగే ఈ జాతరకు 'తెలంగాణ కుంభమేళా'గా విశేష ఖ్యాతి ఉంది. లక్షలాది కాదు? కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ మహాజాతర ఈసారి పునర్నిర్మాణ పనుల వల్ల మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ప్రతి జాతర సందర్భంగా తాత్కాలిక వసతులతో సరిపెట్టిన పరిస్థితికి భిన్నంగా, ఈసారి వందల ఏళ్లపాటు నిలిచేలా పూర్తి రాతి కట్టడాలతో గ్దదెల చుట్టు పునర్నిర్మాణం చేపట్టారు. ఆదివాసీ పెద్దలు, పూజారుల సంఘం సంపూర్ణ మిగతా 2లో..

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

- శాంతిభద్రతలు కుప్పకూలాయి
- బరితెగింపులకు అడ్డుకట్ట లేకుండా పోయింది
- రైల్వేకోడూరు ఎమ్మెల్యే వ్యవహారంపై జగన్ ఆగ్రహం
- ఇలాంటి ఘటనలు సాగుతున్న చర్యలు లేవంటూ విమర్శలు



అమరావతి,జనవరి28 : రైల్వే కోడూరు నియోజకవర్గానికి చెందిన జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్‌రాజ్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు, మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదన్నారు. బరితెగింపునకు అడ్డుకట్ట లేకుండా పోయింది. విచ్చలవిడితనం ఊహించని స్థాయికి చేరింది అంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, మిగతా 2లో..



## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

- పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరిన డిప్యూటి సిఎం పవన్

న్యూఢిల్లీ,జనవరి28 : ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి మిగతా 2లో..

# రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం

ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి దిగజారారో అర్థం కావడం లేదని విమర్శించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టాడని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే వేధింపులు భరించలేక ఒక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, సత్యవేడు ఎమ్మెల్యే మహిళపై అత్యాచారం చేసి అధికార బలంతో కేసును క్లోజ్ చేయించుకున్నారని జగన్ పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఫిర్యాదు చేసిన బాధిత మహిళను అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారాన్నీ ఆయన ప్రస్తావించారు. ఇక, చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయని, మూడు బ్జడెట్లు పెట్టినా ప్రజలకు ఒక్క మంచిపని కూడా జరగలేదని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రతి హామీని అమలు చేశామని గుర్తుచేశారు. కోవిడ్ వంటి సంక్షోభంలోనూ ఏ పథకాన్నీ నిలిపివేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దయ్యాయని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అబద్దాలని తేలిపోయాయని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల నుంచీ మద్యం వరకు ప్రతి రంగంలోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేశామని, అందులో రూ.2.73 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకో,పంచుకో,తిను' అన్న విధానమే ప్రస్తుతం నడుస్తోందని ఆరోపించారు జగన్.. ఇసుక, మద్యం, ఖనిజాల రంగాల్లో విస్తృత అవినీతి జరుగుతోందని, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం చంద్రబాబు మరియు ఆయన అనుచరుల జేబుల్లోకి వెళ్తోందన్నారు. బెల్టుషాపులు, మద్యం షాపులు అధికార పార్టీ నేతల ఆధీనంలో ఉన్నాయని విమర్శించారు జగన్.. గత ఎనిమిది త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక విద్యార్థులు చదువులు మానేస్తున్నారని, వసతి దీవెన నిధులు విడుదల కాలేదన్నారు. గోరుముద్ద పథకంలో నాణ్యత లోపించడంతో హాస్టళ్లలో కల్తీ ఆహారం వల్ల ప్రాణాలు పోతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నిర్వీర్యమైందని, రైతులకు గిట్టుబాటు ధరలు లేవని, యూరియా కూడా అందుబాటులో లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజల మధ్యే ఉంటూ 150 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపడతానని జగన్ ప్రకటించారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తామని, జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలు ఈసారి చంద్రబాబు ప్రభుత్వాన్ని ఫుట్‌బాల్ తన్నినట్టు తంతారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

## పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్‌గా అభివృద్ధి

చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ సమావేశమయ్యారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.

## మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో–పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు. పవార్ మృతితో మహాయుతి కూటమి, బారామతి ప్రాంతీయ రాజకీయాలపై తీవ్ర ప్రభావం పడనుంది.

## మేడారం భక్తులకు ఇబ్బంది రావద్దు

రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోటి భక్తుల కొంగు బంగారం, తెలంగాణ కుంభమేళా సమ్మక్క సారలమ్మ మేడారం జాతరలో అత్యంత పవిత్రమైన మొదటి ఘట్టం బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో సచివాలయం నుండి హై ఫ్రీక్వెన్సీ వాకీటాకీతో మేడారంలో ట్రాఫిక్ విధులను పర్యవేక్షిస్తున్న సిబ్బందితో మంత్రి మాట్లాడారు. తొలిరోజు కావడంతో భక్తుల సంఖ్య , సారలమ్మ వార్ల రాక ఏర్పాట్లు, సౌకర్యాల కల్పన, జాతరలో నెలకొన్న పరిస్థితులు గురించి మంత్రిగారు ఆరాతీశారు. ప్రజాప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, రవాణా సౌకర్యాలు ఎప్పటికప్పుడు పరీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

## బోధనలో నాణ్యత పెరగాలి

బోధన సాగాలని, విద్యా బోధనలలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా కార్యాచరణ రూపొందించుకోవాలని సి.ఎస్ ఆదేశించారు. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విద్యాశాఖ పై సంబంధిత ఉన్నతాధికారులతో బుధవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాల విద్య, ఉన్నత విద్య, డిజిటల్ విద్య, ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల్లో పనితీరు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం, తదితర అంశాలపై సమీక్ష చేశారు. ఉన్నత విద్యా సంస్థలు, కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో బోధన చేసి రిటైర్డ్ అయిన మంచి అనుభవం కలిగిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, టీచర్స్ తో విద్యార్థులకు తరుచుగా ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బోధన చేయిస్తే విద్యార్థులలో సృజనాత్మకత, మోటివేషన్, మంచి ఆలోచనలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా విద్యార్థుల భవిష్యత్ కు సంబంధించి ప్రణాళికలు ఏర్పరచుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా కేజిబివి, వివిధ సంక్షేమ వసతి గృహాలలో ఒక వసతి గృహాన్ని ఎంపిక చేసుకొని అందులో సోలార్ మోడల్ తరహా కిచెన్, స్టోరేజ్ రూమ్స్, మౌలిక వసతులు, త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్, ఇంటర్నెట్ అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి దానిని ఒక మోడల్ హాస్టల్ గా రూపొందించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దానిని ఆదర్శంగా తీసుకోని భవిష్యత్ లో మిగితా వసతి గృహాలలో కూడా ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కళాశాలల స్థాయిలో కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించాలని, ఃఇట కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులతో ఇంటర్న్‌షిప్ కార్యక్రమం క్రింద ప్రభుత్వ పాఠశాలలో బోధన చేయించాలని, విద్యార్థులలో ఆసక్తి, నైపుణ్యాలు పెంచే విధంగా అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మార్గదర్శకులతో తరగతులు నిర్వహిస్తే విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటి ప్రత్యేక కార్యదర్శి భవేష్ మిశ్రా , పాఠశాల విద్యా సంచాలకులు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచేలా మేడారంలో శాశ్వత వసతులు

ఆమోదంతోనే ప్రభుత్వం ఈ పనులకు శ్రీకారం చుట్టింది.గద్దెల విస్తరణకు మాత్రమే రూ.101 కోట్ల. సుమారు 4,000 టన్నుల గ్రానైట్‌తో గద్దెల ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా నిర్మించారు. 46 స్తంభాలతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ప్రాకారం, 8 స్తంభాలతో వృత్తాకార గద్దె, 50 అడుగుల వెడల్పుతో ప్రధాన స్వాగత తోరణం ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. మేడారం గద్దెల చుట్టూ నిర్మిస్తున్న 32 గ్రానైట్ పిల్లర్లపై ఆదివాసీ సంస్కృతి, ఆచారాలు, జీవనశైలి, కోయ వంశ చరిత్రను శిల్పాల రూపంలో చెక్కించారు. 30 ఏళ్ల నాటి కోయల తాళపత్ర గ్రంథాల ఆధారంగా రూపొందించిన ఈ శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు, జంపన్నతో పాటు ప్రకృతిలో మమేకమై జీవించే ఆదివాసుల జీవన వైవిధ్యాన్ని ప్రతిభింబించే పులి, జింక, ఏనుగు, నెమలి వంటి వన్యప్రాణుల ప్రతిరూపాలు చెక్కించారు. సుమారు 750 కోయ ఇంటి పేర్లు, 7,000కు పైగా శిల్పాలు గిరిజన చరిత్రను భావితరాలకు తెలియజేసేలా రూపొందించారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని 60 అడుగుల నుంచి నాలుగు లైన్ల రోడ్ల విస్తరణ, శాస్త్రీయ క్యూ లైన్లు, వాచ్ టవర్లు, సత్రాలు ఏర్పాటు చేశారు. ఞార్కింగ్ సమస్య తలెత్తకుండా 42 ప్రదేశాల్లో 1,418 ఎకరాల విస్తీర్ణంలో వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. తల్లుల ధర్శనానికి సకల ఏర్పాట్లు ? జనంరణ్యమైన ములుగు అటవీ ప్రాంతం మేడారం ఊ చేరే అన్ని రహదారులు వాహనాల రాకపోకలు, భక్తుల గుడారలతో ములుగు అటవీ ప్రాంతం. ముఖ్యం గా తాడ్వాయి మదలం గత నెల రోజుల నుండి రద్దీగా గా మారింది. జాతర ముఖ్య గట్టలు ప్రారంబమైనందున మేడారం జనారణ్యమైంది. గత జాతరకు సుమారు రెండు కోట్ల మంది భక్తులు హాజరవ్వగా, ఈసారి మూడు కోట్ల మంది వస్తారని అంచనా. గత నెల రోజుల నుండి దాదాపు 1 కోటి పైన భక్తులు సమ్మక్క సారలమ్మ అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ పగడ్బందీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ÷రిత్తం 21 శాఖల సమన్వయంతో 42,027 మంది అధికారులు, సిబ్బందిని విధులు నిర్వహిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని 8 జోన్లు, 42 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక అధికారులను నియమించారు. అన్నీ సెక్టార్ లకు వాకీ టాకీ లను ఏర్పాటు చేసి సెక్టార్ వారీగా ఏ ఇబ్బంది లేకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తున్నారు. వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, బైక్ అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన ఆసుపత్రి ద్వారా ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తునారు. స్పెషలైస్డ్ డాక్టర్స్ మందులు అన్నీ అందుబాటులో ఉంచారు. అగ్నిమాపక, ఞాఆఖీఈ బృందాలు, జంపన్నవాగులో ఈతగాళ్లను మోహరించారు.

జంపన్న వాగులో భక్తులు ప్రమాదం బారిన పడకుండా చర్యలు తీసుకున్నారు. డిజిటల్ యుగంలో మేడారం సమాచారాన్ని అంధిచేందుకు డిజిటల్ వేదికను జిల్లా యంత్రాంగం యెంచుకున్నది. భక్తుల సౌకర్యం కోసం మేడారం జాతర 2026 మొబైల్ యాప్, అధికారిక వెబ్‌సైట్, వాట్సాప్ చాట్‌బాట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. భక్తులకు మేడారం జాతర పూర్తి సమాచారం డిజిటల్ ఎ÷–లాట్ ఫామ్ అందిస్తున్నారు.పార్కింగ్, వైద్య శిబిరాలు, టాయిలెట్లు, ఞాక్షా సేవలు, మిస్సింగ్ పర్సన్స్ వివరాలు ఒక్క క్లిక్‌తో తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ప్రకృతే దేవత అన్న ఆదివాసీ తత్వానికి అనుగుణంగా ఈసారి ప్లాస్టిక్ రహిత మేడారం నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భక్తుడి పై వుందని మంత్రి సీతక్క కలెక్టర్ దివాకర పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీరాజ్ మంత్రి సీతక్క పర్యవేక్షణలో, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సారథ్యంలో ఈసారి మేడారం మహాజాతరను ప్రపంచ స్థాయిలో ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే వాతావరణ పరిస్థితులు క్షేత్రస్థాయి వరకు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసేలా ఆయా స్థానిక పరిస్థితులను బట్టి మండల స్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. భారీ వర్షాలు వరదల సమయంలో వాగుల్లో వంకల్లో చెరువుల్లో చిక్కుకున్నవారిని రక్షించడానికి ఎయిర్‌లిఫ్ట్ మెకానిజం తయారు చేసుకోవాలని ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని తరలించడానికి 70 నుంచి 80 కిలోల బరువును ఎత్తే డ్రోన్లను కొనుగోలు చేయాలని సూచించారు. ఎయిర్ లిఫ్ట్ వ్యవస్థ సరిగాలేకపోవడం వల్ల 2024 సంవత్సరంలో నా పాలేరు నియోజవకర్గంలో వాగుల్లో చిక్కుకున్న బాధితులను రక్షించుకోలేక పోయానని ఈ సందర్భంగా మంత్రిగారు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి రాష్ట్రంలో ఏ మారుమూల ప్రాంతంలోనైనా మాట్లాడడానికి వీలుగా సిమ్ ఆధారిత విహెచ్ ఎఫ్ రేడియో సిస్టమ్స్ అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ అందుబాటు లో ఉంది. వ్యవస్టను క్షేత్రస్థాయి వరకు తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే హైదరాబాద్ నగరంలో హైరైజ్డ్ భవనాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అవసరమైన పరికరాలను కొనుగోలు చేయాలని హైడ్రా కమీషనర్‌కు సూచించారు. 77 హైస్పీడ్ బోట్‌లను కొనుగోలు చేయాలని సూచించారు. రాష్ట్రంలో 12 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయని, ఒక్కో బృందంలో వెయ్యిమంది వరకు ఉన్నారని వీరందరికీ ఎప్పటికప్పుడు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ విక్రమాన్ సింగ్, హైడ్రా కమిషనర్ రంగనాధ్, ఐసిసిసి డైరెక్టర్ కమల్‌హాసన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేడారంకు కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరం

లోని కన్హా శాంతి వనంలో జరిగిన గిరిజన గ్రామీణ వైద్య సహకారుల సదస్సులో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కేంద్ర మంత్రిని కలిసి సమ్మక్క సారలక్క జాతర ఆహ్వాన పత్రికను రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించారు. అలాగే, ఈ జాతర ప్రత్యేకతను వివరించడంతో పాటు జాతర ప్రాశస్త్యతను చెప్పడంతో కేంద్ర మంత్రి తప్పకుండ జాతరలో పాల్గొంటానని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే కేంద్ర మంత్రి ఈ జాతరకు హాజరవుతున్నారు. హెలిప్యాడ్ ద్వారా ఉదయం మేడారం కు కేంద్ర మంత్రి చేరుకుంటారు. అక్కడ మంత్రి అడ్లూరి, కేంద్ర మంత్రిని ఆహ్వానం పలికి కేంద్ర మంత్రిని వెంటబెట్టుకొని సమ్మక్క సారలక్క దేవస్థానాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు.

## జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి



లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు. రాబోయే సమ్మక్క సారలమ్మ జాతర సమయానికి మీడియా కు సైతం పెద్ద హాల్, మెరుగైన వసతులు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు డి. ఎస్. జగన్, ఉప సంచాలకులు వెంకటేశ్వర్లు, వెంకట సురేష్ సంబంధించిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు.. మొత్తం 35 అంశాలపై చర్చ

అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. తితిదే లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కూడా మంత్రివర్గ భేటీలో చర్చ జరిగింది.సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన తర్వాత.. దానిపై స్పందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు సూచించారు. ప్రధానంగా పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీపై చర్చించారు. పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు భూ బదిలీ ప్రతిపాదనకు ఆమోదం ఇచ్చింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు ఆమోదం. డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం ఇచ్చింది. అమరావతి పరిధిలోని వీధిపోటు భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఆమోదం ఇచ్చారు. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరుకు ఆమోదం ఇచ్చింది. తితిదే పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం ఇచ్చింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయింపులకు ఆమోదం లభించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం ఇచ్చారు. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదం ఇచచ్చింది. తిరుపతి, విశాఖపట్నం శిల్పారామం ప్రాజెక్టుల కోసం గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన అనుమతులను రద్దు చేసి, కొత్తగా బిడ్‌లను ఆహ్వానించాలని మంత్రివర్గ నిర్ణయం పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం, వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం ఇచ్చింది. ఇకపోతే నెయ్యి కల్తీపై వైసీపీ చేస్తున్న దుష్ప్రచారంపై కేబినెట్ మీటింగ్ లో మంత్రులు పలు విషయాలను సీఎంకు వివరించారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన బ్యాంకు అకౌంట్ లో రూ.4.50 కోట్లు జమ అయ్యాయని మంత్రులు అన్నారు. అధికారులు కూడా సీఎంకు పలు విషయాలను వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నెయ్యి కల్తీ జరిగిందనేది యదార్థమని అధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీకి పాల సేకరణ సామర్థ్యం లేదని అధికారులు వెల్లడించారు. ఈ సమావేశంలో కల్తీ నెయ్యికి సంబంధించి మంత్రులు మరికొన్ని విషయాలను సీఎం వద్ద ప్రస్తావించారు. కాంట్రాక్ట్ తీసుకున్న డెయిరీలు కొన్ని రసాయనాలు మిశ్రమం ఉపయోగించి నెయ్యి తయారు చేశారని మంత్రులు వెల్లడించారు. వైసీపీ హయాంలో తప్పు చేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం మీద నెట్టే ప్రయత్నం చేశారని మంత్రులు అన్నారు. సిట్ నివేదిక వచ్చిన తరువాత మాట్లాడుదామని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. వైసీపీ నేరప్రవృత్తి అలానే ఉంటుందని, కోడి కత్తి, బాబాయి గొడ్డలి, గులక రాయి కేసులు ఎలా చేశారో మీరు చూశారు కదా? అని సీఎం అన్నారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జీఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో




పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు. అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొని వెళ్లారు.

# సంపాదకీయం

## బహుళ ప్రయోజనాల ఒప్పందం!

ట్రంప్ టారిఫ్‌లతో ప్రపంచం అల్లకల్లోలం అవుతున్నది. అంతేగాకుండా సామ్రాజ్య విస్తరణ కాంక్ష పెరుగు తోంది. సొంతదేశం అమెరికాలోనే ట్రంప్ పట్ల తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఓ వైపు టారిఫ్‌లు మరోవైపు వీసాల కట్టడితో భారత్ లక్ష్యంగా ట్రంప్ పరోక్ష యుద్ధం మొదలు పెట్టాడు. ఒకవైపు ట్రంప్ టారిఫ్‌ల దూకుడు, మరోవైపు చైనా ఆధిపత్యం, కీలక ఉత్పత్తుల సరఫరాలపై నియంత్రణలతో ప్రపంచ వాణిజ్యంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈయూ–భారత్ ఒప్పందంతో అటు అమెరికా దూకుడుకు అడ్డుకట్ట వేయడం, ఇటు చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టడం సాధ్యమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య ఒప్పందంపై 2007లో చర్చలు మొదలయ్యాయి. వివిధ కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. అంటే గత యూపిఎ హయాంలోనే ఈ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని చెప్పుకోవాలి. తిరిగి 2022లో చర్చలు ప్రారంభమయ్యాయి. మొత్తంగా రెండు దశాబ్దాల అనంతరం ఒప్పందం కుదిరింది. గ్రీన్‌లాండ్ అంశంలో ట్రంప్ వ్యవహారశైలి, అమెరికా లేకుంటే యూరప్‌ను ఎవరూ పట్టించుకోబోరన్న వ్యాఖ్యలు, టారిఫ్ విధిస్తానంటూ బెదిరించడం తో.. ఆగ్రహంతో ఉన్న ఈయూ భారత్‌తో ఒప్పందంపై చర్చలను వేగవంతం చేసింది. ఈక్రమంలో భారత్ ఆచితూచి మసలు కుంటోంది. ప్రపంచ దేశాలతో సయోధ్యకు యత్నిస్తోంది. కొందు చెప్పినట్లుగా అమెరికాను ఎదరించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యం కాదు. ఎందుకంటే మన వాణిజ్యానికి తోడు, మన దేశీయులు లక్షల్లో అక్కడ ఉన్నారు. వారి ప్రయోజనాలు కూడా ముఖ్యం. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు మోడీని విమర్శించడమే లక్ష్యంగా మన విదేశాంగ విధానంపై దుమ్ము పోస్తున్నారు. కానీ ఇది సరైన విషయం కాదు. భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య కుదిరిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎడారిలో ఒయాసిస్సు లాంటిది. వాణిజ్యం కోసం అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడం, ఇతర మార్కెట్లను అందిపుచ్చు కోవడం దిశగా భారత్ ముందడుగు వేస్తున్న క్రమంలో కొత్త వాణిజ్య ఒప్పందం ఓ పెద్ద ముందడుగా భావించాలి. యూరప్ దేశాలకు ఎగుమతి చేసే చాలా రకాల ఉత్పత్తులపై సుంకాలు పూర్తిగా తొలగి పోనున్నాయి. దీనితో భారత వ్యాపారులు, ఎగుమతిదారులకు దీర్ఘకాలిక ప్రయోజనం కలగనుంది. యూరప్ దేశాల నుంచి భారత్‌కు దిగుమతి అయ్యే కార్లు, వైన్స్, అత్యవసర ఔషధాలు వంటి వాటి ధరలు కూడా తగ్గనున్నాయి. యూరోపియన్ యూనియన్, భారత్ మధ్య భారీ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. దీన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణించవచ్చు. ఇటు భారత్‌లోని 140 కోట్ల మంది, ఈయూలోని కోట్లాది మంది ప్రజలకు అద్భుతమైన అవకాశాలు లభిస్తాయి. భారత్, ఈయూ ఉమ్మడి జీడీపీ ప్రపంచ జీడీపీలో 25శాతం. ఇది ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతుతో సమానం అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన 27 దేశాల్లో ఈ ఒప్పందంపై చట్టాలు చేసిన త ర్వాత పూర్తిస్థాయిలో అమల్లోకి రానుంది. ఇందుకోసం ఆరు నెలల నుంచి ఏడాది సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. కాగా, భారత్–ఈయూ సదస్సులో భాగంగా యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్, యూ రోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టాలతో ప్రధాని మోదీ భేటీ అయి.. వాణిజ్యంతోపాటు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత పరిణామాలపై చర్చించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం తోపాటు మొత్తం 13 అంశాలపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వచ్చే ఐదేళ్లకు సంబంధించిన ఉమ్మడి వ్యూహాత్మక ఎజెండాను ఆమోదించారు. నిజానికి ఇదో పెద్ద ముందడుగుగా భావించాలి. భారత్ వేస్తున్న అడుగులను ట్రంప్ కూడా గమనిస్తున్నారు. బెదరింపు ధోరణులతో భారత్‌ను కట్టడి చేయడం సాధ్యంకాదని ఈ ఒప్పందంతో అర్థం కానుంది. ముఖ్యంగా భారత్ వస్తువులకు మార్కెట్ అవసరం. అది ఇప్పుడు కొంత తీరనుంది. 2030 నాటికి భారత్, ఈయూ మధ్య వాణి జ్యం, పెట్టుబడులు, డిజటల్ కనెక్టివిటీ బలోపేతం చేసేందుకు.. ఉమ్మడి సమగ్ర, వ్యూహాత్మక ఎజెండాను అనుసరించాలని నిర్ణయించారు. ఇది యూరప్ దేశాల్లో భారత యువత ఉద్యోగాలు, విద్య, పరిశోధన రంగాల్లో మంచి అవకాశాలు పొందేందుకు కూడా తోడ్పడనుందని విశ్లేషణలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక భాగస్వామ్య ఒప్పందం పొడిగింపు, గ్రీన్ హైడ్రోజన్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు, రహస్య సమాచారం పరస్పర మార్పిడి ఒప్పందంపై చర్చలు చేపట్టడంపైనా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కార్ల దిగుమతిపై భారత్ యూరోపియన్ యూనియన్‌పై ఆధారపడుతోంది. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై ప్రస్తుతం 125శాతం వరకు సుంకాలు ఉన్నాయి. తాజా ఒప్పందం ప్రకారం కార్లపై సుంకాలు 40శాతానికి తగ్గుతాయి. తర్వాత దశలవారీగా 10శాతానికి తగ్గిస్తారు. దీనితో యూర్‌పకు చెందిన బీఎండబ్ల్యూ, ఆడి, మెర్సిడెజ్, లాంబోర్గిని, పోర్షే వంటి కార్ల ధరలు భారీగా తగ్గుతాయి. మరోవైపు భారత్ నుంచి యూరప్ దేశాలకు ఎగుమతి చేసే కార్లపైనా అక్కడి సుంకాలను 10శాతానికి తగ్గిస్తారు.

## మెట్రో పిల్లర్‌ను ఢీకొట్టిన కారు... ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 28 (విజన్ ఆంధ్ర ): హైదరాబాద్: మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అతి వేగంగా ప్రయాణిస్తున్న కారు మెట్రో పిల్లర్ నంబర్ 97ను బలంగా ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాద సమయంలో కారులో మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. ప్రమాద తీవ్రత కారణంగా సాయి వరుణ్, నిఖిల్ అనే ఇద్దరు విద్యార్థులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. వెంకట్, రాకేష్, యశ్వంత్లకు తీవ్ర గాయాలు కాగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరోవైపు సాత్విక్, హర్షవర్ధన్, అభినవ్ స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ప్రమాదానికి గురైన వారంతా వనపర్తి జిల్లాకు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులుగా పోలీసులు గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఎన్నికల సంఘం బిగ్ షాక్.. పార్టీలకు నో టైమ్..




హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 28( విజన్ ఆంధ్ర ): ఈసీ మాత్రం రాజకీయ పార్టీలకు అంత టైమ్ ఇవ్వలేదు. కేవలం మూడు రోజులు మాత్రమే నామినేషన్లకు అవకాశం ఇవ్వడంతో.. ఆయా పార్టీల్లో, ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. ఎలాగైనా టికెట్ దక్కించుకోవాలని ఆశావహులు.. గెలుపు గుర్రాలకే టికెట్ ఇవ్వాలని పొలిటికల్ పార్టీలు భావిస్తున్న తరుణంలో ఈసీ నోటిఫికేషన్ అందరి నోట్లో వెలక్కాయ పడినట్లుగా మారింది. అభ్యర్థులను ఎలా ఎంపిక చేయాలి. ఎవరిని ఎంపిక చేయాలి. టికెట్ ఆశించి భంగపడిన వారిని ఎలా కంట్రోల్ చేయాలా అని ఆయా పార్టీల పెద్దలు సతమతం అవుతున్నారు. అభ్యర్థుల ఎంపికల విషయంలో తొందరపడితే నష్టపోవచ్చనే భయం అన్ని పార్టీల నేతలను వెంటాడుతోంది. అలాగని నిదానంగా ఎంపిక చేయడానికి సమయం కూడా లేదు. దీంతో ముందు నుయ్యి.. ఎనుక గొయ్యి అన్నట్లుగా రాజకీయ పార్టీల పరిస్థితి తయారైంది.

## తస్మాత్ జాగ్రత్త...

**- బీఫామ్ నీకు వస్తుందా? నిన్ను నమ్ముకున్న వారిని మోసం చేస్తావా!**

**- అపార్టీలో నికు ఎంత అనుభవం ఉన్న? ఆ పార్టీలో నీకు టికెట్ వస్తుందా?**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(విజన్ ఆంధ్ర): మోసపోవడం, మోసం చేయడం రాజకీయాలలో నె జరుగుతుంది! నమ్ముకున్న వారిని నట్టేట ముచ్చటం ఒక రాజకీయానికి చెల్లుతుంది, కుటుంబాలైన, స్నేహితులైన, పార్టీ నాయకులైన మోసం చేయడం, లేదా మోసపోవడం రాజకీయాల్లో ఆరు తేరిన వారికి, అనుభవం ఉన్నవారికి, కడుపు నొప్పి ఉన్నవారికి తెలుస్తుంది! గెలుపు,ఓటములు సహజం. తోబుట్టువు, ప్రాణ స్నేహితుడు, పార్టీ పుట్టినప్పటినుంచి నీతో ఉన్న నాయకుడు, ఎవరైనా సరే నువ్వు మోసం చేస్తావా? మోసపోతావా? మోసపోతే ఎదుటివారికి టికెట్ దక్కుతుంది, నీవు మోసం చేస్తే నీకు టికెట్ దక్కుతుంది! అది నీకు తెలుసు? రాజకీయాలు రస వందకంగా మారుతున్న రోజుల్లో , లక్షల్లో ఖర్చు పెడితేనే గెలుస్తావా లేదా అన్నది ఓటరు మహాశయుల్లో బిపి లాంటిది? అనవసరంగా పోటీ చేసి తల్లిదండ్రులను, నీ కుటుంబ సభ్యులను, నీ శ్రేయోభిలాషులను మోసం చేసి పోటీ చేయకు, గెలిస్తే సరే, ఒడితె మరి నిన్ను నమ్మిన వారు, నీపై నమ్మకం ఉంచిన వారి, మనోధైర్యాన్ని దెబ్బతీయకుండా ఆలోచించిన తర్వాతనే పోటికి సమాయత్తం కావాల్సిన అవసరం నీ పైనే ఉందని గమనించాల్సిన అవసరం నీపై ఉంది!

## నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, జనవరి –28 ( విజన్ ఆంధ్ర): ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం కొరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం 21 వ డివిజన్ లో రూ. 545.60 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఖమ్మం నగరంలో మురికి కాల్వల సమస్యలకు శాశ్వత పరిష్కారం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి రూ. 1250 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో తాగునీటి సమస్య లేకుండా మరో 250 కోట్లతో తాగునీటి పథకం పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. నగరంలో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధ చర్యలు చెప్పట్టిందని అన్నారు. ఖమ్మం నగరం క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా పౌర సహకారంతో అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. నగరం పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరు తమ వంతు బాధ్యత నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు... జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, జనవరి– 28( విజన్ ఆంధ్ర ): జిల్లాలో మునిసిపల్ ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్రంలో 7 మునిసిపల్ కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ మంగళవారం నోటిఫికేషన్ జారీచేసినట్లు కలెక్టర్ తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 5 మునిసిపాలిటీలు (ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి) లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికలు జరగనున్న 5 మునిసిపాలిటీల్లో ఎలక్టోరోల్ సంబంధ 417 అభ్యంతరాలు రాగా, అన్నిటినీ పరిష్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 5 మునిసిపాలిటీల్లో 117 వార్డులు ఉన్నట్లు, 242 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సత్తుపల్లి మునిసిపాలిటిలో 28830, మధిరలో 25679, వైరా లో 24689, ఏదులాపురంలో 45256, కల్లూరు మునిసిపాలిటీలో 18866 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు 55 మంది ఆర్వో లు, 55 మంది ఏఆర్వో లు, 291 మంది పిఓ లు, 948 మంది ఓపిఓ లు, 26 మంది జోనల్ అధికారులు, 10 ఫ్లయింగ్ స్క్వాడ్, 10 ఎస్ఎస్టి టీములు సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ఖర్చు నిఘాకు 5 గురు వ్యయ పరిశీలకులను,2 సభ్యుల అకౌంటింగ్ టీములతో నియమించామన్నారు. డిస్ట్రిబ్యూషన్, రిషిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించి, అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు ఏదులాపురం మునిసిపాలిటీలో 13, కల్లూరు లో 7, మధిర లో 8, సత్తుపల్లిలో 8, వైరా మునిసిపాలిటీలో 7 మొత్తం 43 నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల్లో, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఏదులాపురానికి 166, కల్లూరు కు 96, సత్తుపల్లి కి 113, మధిర కు 106, వైరా కి 99 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేసినట్లు తెలిపారు. 5 మునిసిపాలిటీల్లోని 242 పోలింగ్ కేంద్రాల్లో 25 సెన్సిటివ్, 33 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి, భద్రతా చర్యలు పటిష్టం చెందినట్లు కలెక్టర్ అన్నారు. పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు, 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. ఎన్నికలు స్వేచ్ఛ గా, న్యాయబద్ధంగా, ప్రశాంతంగా నిర్వహణకు అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ అన్నారు.

## నామినేషన్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి - సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లాలో మున్సిపల్ నామినేషన్ ప్రక్రియ మొదలైంది నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి. సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను సాధారణ పరిశీలకులు డి. ప్రశాంత్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏయే ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏవైనా సందేహాలు తలెత్తినట్లయితే వెంటనే పై అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాల వివరాలను పరిశీలించారు.


మొదటి నామినేషన్ కేంద్రం రెవెన్యూ సెక్షన్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 1 నుండి 15 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. రెండవ నామినేషన్ కేంద్రం కౌన్సిల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేయగా, అక్కడ 16 నుండి 45 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మూడవ



నామినేషన్ కేంద్రాన్ని అకౌంట్స్ సెక్షన్‌లో ఏర్పాటు చేసి, అక్కడ 46 నుండి 49 వార్డుల నామినేషన్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్ని నామినేషన్ కేంద్రాలలో సీసీ కెమెరాలు, డిజిటల్ వాచ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీస్ బందోబస్తును పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు పరిశీలకులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థులు చెల్లించవలసిన డిపాజిట్ మున్సిపల్ వార్డు సభ్యుడు రాజ గా దీజ అభ్యర్థులు 1,250, ఇతరులు 2,500 ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిపల్ ఎన్నికల్లో పోటీలో నిలుస్తున్నాం

### నవోదయం పార్టీ తెలంగాణ అధ్యక్షులు శివ శంకర్ పటేల్




హైదరాబాద్,విజన్ ఆంధ్ర (28): నేటి రాజకీయ చదరంగంలో మానవునిలో అభద్రత, పేదరికం, అసమానతలు, స్వార్థ పూరితమైన ఆలోచనలు, సోమరితనం లాంటి లక్షణాలు పోవాలని, విజ్ఞానం విద్య ఉన్న ప్రతి వారిని కలుపుకొని. ప్రజల్లో చైతన్యం కల్పించడమే తమ లక్ష్యం అని, మన కుటుంబం మనమే బాగుపడాలి అనే విష పూరితమైన స్వార్థ ఆలోచనలు పోయి, మనము మన కుటుంబం మన వ్యవస్థ బాగుపడాలనే ధోరణి ప్రజల్లో తీసుకు రావడమే తన లక్ష్యమని శివ శంకర్ పటేల్ అన్నారు, ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజాస్వా మ్యంలో ప్రజలే యజమానులు, ప్రజలకు ఉచిత విద్య, వైద్య సదుపాయం, అవినీతి రహిత పాలన అందించడం, సమాజానికి చెడు వ్యసనాలను అలవాటు చేసే రాజకీయ చదరంగాన్ని నిర్మూలించడం, కుల మతాలను ప్రాంతీయ తత్వాలను రెచ్చగొట్టె రాజకీయ వ్యవస్థను రూపు మాపడం, రైతులు పండించిన పంటలకు రైతులే ధరలు నిర్ణయించుకొని ఎవరికైనా అమ్ముకునే స్వేచ్ఛా హక్కును కల్పించడం, రవాణా వ్యవస్థలో సంస్కరణలు, నిరుద్యోగులు సోమరిపోతుల తయారవకుండా ఆర్థిక అసమానతలకు పరిష్కారం చూపించడం, సంఘ విద్రోహ శక్తుల నిర్మూలన లాంటి మరెన్నో లక్ష్యాలను తాము ఎంచుకొని ముందుకు వెళ్తున్నామని, ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ప్రలోభాలకు కాకుండా ప్రజాసేవ చేసే కార్య కర్తలకు తమ టికెట్ ఇచ్చి గెలిపించు కుంటామని అన్నారు


## ఉపాధి హామీకి 740 కోట్ల మెటీరియల్ నిధుల విడుదల



హైదరాబాద్ బ్యూరో చీఫ్, జనవరి 28 (విజన్ ఆంధ్ర ): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ కింద ప్రభుత్వం రూ.740 కోట్లు విడుదల చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.480.87 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 259.13 కోట్లుగా పేర్కొంది. 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగో విడతలో మొదటి ట్రెంచి కింద ఈ నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేశాయి. దీంతో గతేడాది అక్టోబర్ వరకు పెండింగులో ఉన్న బిల్లులు చెల్లింపునకు మార్గం సుగమం అయ్యింది.

## ప్రైవేటు ఆసుపత్రుల ఆకస్మిక తనిఖీ





కల్లూరు,జనవరి28(విజన్ ఆంధ్ర ): పట్టణంలోని పలు ప్రైవేటు ఆసు పత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు బుధవారం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పట్టణంలోని అన్ని ఆసుపత్రులకు,ల్యాబ్ లకు అనుమతులు తప్ప నిసరిగా ఉండాలి అని అర్హులైన వైద్యులు మాత్రమే వైద్యం చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయరాదని, ధరల పట్టికలు అగ్నిమాపక శాఖ మరియు బయో మెడికల్ మేనేజ్మెంట్ వారి ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలి అని ,నిబంధనలు పాటించని ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రదీప్, వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్ పాల్గొన్నారు.

## నల్లగొండ మున్సిపల్ కార్పోరేషన్ నామినేషన్ స్వీకరణ కేంద్రంను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

### నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఎన్నికల ప్రవర్తన నియమావళి కచ్చితంగా అమలు

నల్గొండ బ్యూరో జనవరి 28(విజన్ ఆంధ్ర): నల్లగొండ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు - 2026ను దృష్టిలో ఉంచుకొని, నల్లగొండ మున్సిపల్ కార్యాలయంలో పక్కన ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అమలులో ఉన్న ఏర్పాట్లు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానం, ప్రవేశ––నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పోలీస్ బందొబస్త్, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు మరియు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని



తప్పనిసరిగా పాటించాల్సిందేనని, అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, జెండాలు, బ్యానర్లు ప్రదర్శించడం, ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలుగా పటిష్టమైన పోలీస్ బందొబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా, ప్రత్యేక గస్తీ బృందాల ఏర్పాటు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అవసరమైనప్పుడు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై కఠినంగా వ్యవహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం శాంతియుతంగా, పారదర్శకంగా, భయరహిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి,ఎస్.బి సీఐ రాము, 2 టౌన్ ఎస్?ఐ సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డి.ప్రశాంత్ కుమార్ కు పూల బొకేతో స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డి.ప్రశాంత్ కుమార్, జాయింట్ డైరెక్టర్ , ఇండస్ట్రీ బుధవారం కలెక్టరేట్ కు చేరుకున్న సందర్భంగా అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.

## హైదరాబాదులో ఘోర రోడ్డు ప్రమాదం

**వనపర్తి కిచెందిన ఇద్దరు ఇంజనీర్ విద్యార్థులు మృతి**


**మరో ఇద్దరి పరిస్థితి విషమం**

**క్షేమంగా బయటపడిన ముగ్గురు విద్యార్థులు**



వనపర్తి జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) హైదరాబాదులో జరిగిన రోడ్డు ప్రమాదంలో వనపర్తి పట్టణానికి చెందిన విద్యార్థులు ఇద్దరు మృతి చెందారు. హైదరాబాదులోని బోటుప్పల్లో నుండి ఐటి పోచారం వైపు కారులో వెళ్తుండగా అతివేగంతో కారుతో ఢీకొట్టారు. దీంతో ఎనిమిది మంది ప్రయాణిస్తున్న కారులో సాయి చరణ్, నిఖిల్ అనే ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడి వారి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది. వారిని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సాత్విక్, అభినవ్, హర్షవర్ధన్లు క్షేమంగా బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు భావుద్వానికి గురై ఆందోళన చెందారు. వనపర్తి పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థులు కారు ప్రమాదంలో మృతి చెందడంతో బంధువులు ఆదోనినకు గురయ్యారు. అతివేగమే ప్రమాదానికి కారణమైందని పోలీసులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ పెబ్బేరు మున్సిపాలిటీ ప్రధాన నాయకులు



వనపర్తి జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన మాజీ ఎంపిటిసి, మాజీ కోఆప్షన్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మాజీ వార్డు సభ్యుడు అయిన ఐజాక్ తో పాటు దీ=నా ముఖ్య నాయకులు ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గంధం వెంకటయ్య, నరేందర్ లు బుధవారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీకి అవసరం ఉన్న సమయంలో మీరు రావడం అభినందనీయమని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించేందుకు మీరు మనస్ఫూర్తిగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ హయంలో పదవుల్లో ఉన్నామే తప్ప ఎలాంటి గౌరవ మర్యాదలు ఉండేవి కావని నేను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ప్రతి నిరుపేద కందుతున్నా యని ఆకర్షితులమై నేడు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ వ్యాయామశాల ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలి : నిరుగొండ జగదీష్ గౌడ్



మల్కాజిగిరి, జనవరి 28, (విజన్ ఆంధ): పాత మల్కాజిగిరి హనుమాన్ వ్యాయామశాలకి సంబం దించిన ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణా నికి రూ 50 లక్షలు మంజూ రు చేయాలని మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం జగదీష్ గౌడ్ మాట్లాడుతూ పాత మల్కాజిగిరి హనుమాన్ వ్యాయామశాలకి సంబందిం చిన ఖాళీ స్థలంలో ఈ మధ్యే పార్క్ నిర్మాణం కొరకు ఏర్పాట్లు చేశారన్నారు. ఈ కాలనీలో ఉన్నది ఈ ఒక్కటే ఖాళీ స్థలమని దీనిలో పేదవాళ్లు పెళ్లిలు చేసు కుంటుంటారని చెప్పారు. పక్కనే ఒక హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం, అయ్యప్ప భక్తులు పూజలు చేస్తారని తెలిపారు. ఈ ఖాళీ స్థలంలో ఎలాంటి పార్క్ నిర్మించ వద్దని, రూ 50 లక్షలు మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని తాను జెడ్సీని కోరినట్లు ఆయన తెలిపారు. దీనికి జోనల్ కమి షనర్ సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, నరహరి, సతీష్, శ్రీకాంత్, గన్న, అశోక్, జెమినీ,శ్రీను, వినోద్, మధు, ఎట్టాలు అక్క, రాధమ్మ, కళావతి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా




ఖమ్మం అర్బ జనవరి 25 (విజన్ ఆంధ్ర): ఉపాధి హామీ చట్టం తిరిగి పునరుద్ధరించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తాం అఖిలభారత ఐక్య రైతు సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీలు పిలుపు ఈరోజు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ల ముందు ఈ ఈ సంఘాలు సంయుక్తంగా ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి వినత పత్రం సమర్పించినారు ఈ ధర్నాను ఉద్దేశించి అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బందుల వెంకయ్య మాట్లాడినారు వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపాధి హక్కుగా మరియు గ్రామీణ ప్రజల పని డిమాండ్ చేసే హక్కుగా ఉన్న గ్రామీణ పేదలకు ఆధారితమైన ఉన్మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ఎం ఎన్ ఆర్ ఇ జి ఏ ను రద్దుచేసి దాని స్థానంలో కేంద్ర పర్య వేక్షణలో మరియు కేంద్ర బడ్జెట్ నియంత్రణలో విబి జీఆర్ఎంజి పథకాన్ని మోసపూరితంగా ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం బూటకపు మాటలతో ఈ పథకం ప్రజలకు మేలు కలుగుతుందని కల్లబొల్లి మాటలు చెబుతున్నారు వాస్తవంగా ఉపాధి హామీ చట్టం రద్దు చేయటం గ్రామీణ పేదల పైన ముఖ్యంగా గ్రామీణ మహిళల పైన వారి పని హక్కుపైన యుద్ధం ప్రకటించడంగా భావిస్తున్నాం మరియు ఈ పథకం కేంద్ర రాష్ట్ర మధ్య ఉన్న సమాఖ్య సాకార స్ఫూర్తిపై దాడి చేసి నదిగా ఉన్నది అధికారాన్ని ఆర్థికాన్ని కేంద్రం తన గుప్పెట్లో పెట్టుకుంటూ మరోవైపు రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపి గ్రామీణ పేదల జీవితాలతో ఆటలాడుకుంటుంది ఇది గ్రామాల్లో గ్రామ సభల ద్వారా పని హక్కు పొందే దానిని బలహీన పరుస్తుంది ఈ ఈ కొత్తగా తెచ్చిన కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అనుకూలమైనది ప్రజల పనికి భద్రత లేకుండా చేసి చౌకగా గ్రామీణ ప్రజల శ్రమశక్తిని కార్పొరేట్ల కట్టబెట్టడానికి చేసిన కుట్రలో భాగం ఇది దేశ సంపదను కొద్దిమంది బడా ధనవంతులకు కట్టపెట్టే దానిలో భాగంగానే జరుగుతున్న ఈ ఈ కుట్రను ప్రజానీకం అర్థం చేసుకొని దేశవ్యాప్తంగా రాజీలేని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చినారు ఈ ధర్నా కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు ఆరు శివలింగం మలీదు నాగేశ్వరరావు గంటా శ్రీనివాసరావు కోలేటి నాగేశ్వరరావు తిమ్మిడి హనుమంతరావు కమ్మ కోమటి నాగేశ్వరరావు సోమనపల్లి వెంకటేశ్వర్లు పాశం అప్పారావు బీరెల్లి లాజర్ ఒగ్గు నాగిరెడ్డి వద్దే వెంకటేశ్వర్లు కుర్ర వెంకన్న పులకాని సత్తిరెడ్డి చల్లా రాజు బానోత్ శంకర్ కే లోతు లక్ష్మణ్ కూరాకుల నరసయ్య గోగుల సోమయ్య మహిళా సంఘం నాయకురాలు శిరోమణి శోభారాణి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించడంలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదర్శ్ సురభి**



వనపర్తి జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతగా పారదర్శకంగా నిర్వహించడంలో నోడల్ అధికారులదే కీలక పాత్రని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్?లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి ఎన్నికల నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ నోడల్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని, దీనిని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అధికారులందరూ తమ తమ బాధ్యతల్ని ఎలాంటి తప్పులు లేకుండా పక్కాగా నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పక్కాగా అమలు చేసేలా నోడల్ అధికారిగా డిఆర్డిఓ ఉమాదేవి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు నివేదికలు పంపాల్సి ఉంటుందని సూచించారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్ అనంతరం వాటిని పోలీసు రక్షణలో తీసుకువచ్చే బాధ్యత ను సంబంధిత నోడల్ అధికారి మత్స్యశాఖ అధికారికి అప్పగించారు. నోడల్ అధికారులు అందరూ తమకు కేటాయించిన విభాగాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిబంధనలను క్షుణ్ణంగా చదువుకోవాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సకాలంలో ఉత్తర్వులను అందజేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలకు వాహనాలతో పాటు, ఎన్నికల సామాగ్రి తరలించేందుకు కావలసిన రవాణా సౌకర్యాలను చూసుకోవాలని జిల్లా రవాణా అధికారికి సూచించారు. అదేవిధంగా నోడల్ అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఎలాంటి రాజకీయ సంబంధిత చిహ్నాలు పోస్టర్లు లేకుండా తొలగించాలని సూచించారు. రాజకీయ పార్టీల విషయంలో జోక్యం చేసుకోకుండా తమ సిబ్బందికి సూచించాలని కలెక్టర్ నోడల్ అధికారులకు తెలియజేశారు. సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, డిపిఆర్ఓ సీతారాం, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, డిటిఓ మానస, తదితరులు పాల్గొన్నారు.

## దుంపలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 28 జనవరి (విజన్ ఆంధ్ర): దుబ్బాక మండలం దుంపలపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా తనికి చేశారు. ఆహార పదార్థాలు అన్నం, గుడ్డు, పాలకూర పప్పు, సాంబారు పరిశీలించారు. కూరనాణ్యతమెరుగుపరచాలని విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు కొలత ప్రకారం వంట చేసేలా మానిటర్ చెయ్యాలని టీచర్లను ఆదేశించారు. విద్యార్థులకు కడుపు నిండా తినేలా సరిపడినంత అన్నం కూరలు పెట్టాలని మీ ఇష్టానుసారం పెడితే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. విద్యార్థులకు మరల అన్నం, కూరలను వారు కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలి వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్నపుడు విద్యార్థులు లేవకూడదని తెలిపారు. విద్యార్థుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. భోజనం ఎలా ఉంది రోజు ఎలా పెడుతున్నారని అడగ్గా బాగానే ఉందనివిద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఒక్క మెతుకు కింద పడకుండా శుభ్రంగా నెమ్మదిగా తినాలని విద్యార్థులకు సూచించారు. డైనింగ్ హాల్, పాఠశాల పరిసరాలు చెత్త లేకుండా శుభ్రంగా ఉంచాలని స్కావెంజర్నుఆదేశించారు. విద్యార్థులకు భోజనం చదువు విషయంలో రాజీ పడవద్దని ప్రిన్సిపల్మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. అంతకుముందు ప్రాంగణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలను తనికి చేసి మంచి ఆహారం అందించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పిల్లలు చాలా ముద్దుగా ఉన్నారని బాగా తిని ఆడుకోవాలని సూచించారు.

# ఐసిటీ అంశాలపై శిక్షణా తరగతులు



ఖమ్మం బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర): పీఎం శ్రీ పాఠశాలల్లో పనిచేసే ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఐసిటి అంశాల పైన రెండు రోజుల శిక్షణా తరగతులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ మరియు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ప్రారంభమైనాయి . ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్గా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని, ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటెంట్, పెడగాజి, అసెస్మెంట్ కమ్యూనికేషన్ అంశాలలో కూడా ఐసిటి వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ తద్వారా మెరుగైన అభ్యసన ఫలితాలను సాధించవచ్చని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ రెండు రోజులలో గూగుల్ అంశాల పైన అనగా గూగుల్ ఫామ్స్, గూగుల్ షీట్లు, గూగుల్ డాక్యుమెంట్లు, గూగుల్ స్లైడ్ లను ఎలా రూపొందించాలి, వాటిని ఎలా వినియోగించుకోవాలి, వాటి అవసరం ఏమిటి, వాటి ద్వారా పిల్లలకు మెరుగైన బోధన అభ్యసన ప్రక్రియలను ఏ విధంగా జరపవచ్చో తదితర అంశాల పైన ఇంటర్ ఆక్టివ్ గా వివరిస్తూ మరియు వచ్చిన ఉపాధ్యాయులతో అన్ని శిక్షణ అంశాలను సాధన చేయించడం జరుగుతుంది అని ఈ శిక్షణ చాలా ఉపయోగకరం- సరస్వతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూసుమంచి, ఖమ్మం, కరోనా సమయంలో మరియు కరోనా అనంతరం జరిగిన మార్పుల నేపథ్యంలో విద్యాబోధనలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. నిరంతరం పై అధికారుల నుండి గూగుల్ ఫార్మ్ షీట్లు, డాక్యుమెంట్లను పంపిస్తే వాటిని నింపడం వరకే చేస్తున్నాము కానీ వాటిని ఎలా తయారు చేసుకోవాలి? ఎలా వినియోగించుకోవాలి వాటి వలన మా విద్యార్థులకు ఏమి ఉపయోగం జరుగుతుందో ఈ శిక్షణ కార్యక్రమంలో స్పష్టంగా తెలుసుకున్నాం దీనివల్ల మా విద్యార్థులకు మేలు జరుగుతుంది. మొత్తం ఖమ్మం జిల్లాలోని 28 పీఎంశ్రీ పాఠశాలల్లోని 508 ఉపాధ్యాయులకు రెండు విడుతలగా సాంకేతిక వినియోగము, ఐసిటి అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపికైన ఉన్నత పాఠశాలలో సాంకేతిక వినియోగం విస్తృతంగా పెరిగింది .దీని నేపథ్యంలో ప్రతి పాఠశాలకు ఒక లాప్టాప్‌ను మరియు ఉపాధ్యాయులకు ట్యాబ్ లను అందజేశారు. ఈ ట్యాబ్లను ఉపయోగిస్తూ, సాంకేతిక అంశాల పైన విద్యార్థులకు నాణ్యమైన బోధన ఏ విధంగా అందించవచ్చు అనేది ఈ శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని కోర్సు కోఆర్డినేటర్ గా ఉన్న జిల్లా మీా పెసర ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు

## జంపన్నవాగులో స్నానానికి దిగి భక్తుడు మృతి



ములుగు జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో బుధవారం పుణ్యస్నానం ఆచరించడానికి జంపన్న వాగులోకి దిగిన భక్తుడు మృతి చెందాడు. దీంతో వారి కుటుంబసభ్యులు శోక సంద్రంలో మునిగారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కిరణ్ కుటుంబసభ్యులతో కలిసి మేడారం మహా జాతరకు చేరుకున్న అనంతరం పుణ్య స్నానానికని జంపన్న వాగులోకి దిగగా నీటి ప్రవాహ వేగం అధికంగా ఉండడంతో కిరణ్ ప్రాణాలు కోల్పోయారు.రెస్క్యూ టీమ్ గాలింపులో కిరణ్ మృత దేహం లభ్యమైంది.కళ్ళ ముందే తమ కుటుంబ సభ్యుడి మృతదేహం చూసి వారి అరణ్య రోదనలు మిన్నంటాయి.ఈ సంఘటన చూసిన భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో మహిళల ఓటర్లు కీలకం

- **99313 మంది ఓటర్లు**
- **49 వార్డులు**
- **152 పోలింగ్ కేంద్రాలు**
- **పురుషులు 48 వేల 389**
- **మహిళలు 50,907**
- **ఇతరులు 17**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ బీసీ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో పోటి రసావతరంగా కొనసాగానుంది. మున్సిపాలిటీ పరిధిలో 49 వార్డులు ఉండగా తాజా మాజీలు సైతం మరోసారి పోటీలో నిలుస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో 99 వేల 313 మంది ఓటర్లు ఉండగా మహిళలు 50,907, పురుషులు 48,389 ఇతరులు 17 ఓటర్లు గా నమోదయి ఉన్నారు. అత్యధికంగా 25 వార్డులో 2538 ఓటర్లు, అత్యల్పంగా రెండో వార్డులో 1600 ఓటర్లు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యునికి సన్మానం



జన్నారం, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిట్ సభ్యులైన ధమ్మ నారాయణను అంబేద్కర్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మంచిర్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఇటీవల నూ తనంగా బాధ్యతలు చేపట్టిన ధమ్మ నారాయణ బుధవారం రోజున జన్నారం మండలానికి వచ్చిన సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటిమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆయన ను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ధమ్మ నారాయణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలకు అండగా నిలబడి వారి హక్కుల సాధన కోసం ని రంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మామిడిపెల్లి ఇందయ్య, గుగ్లావత్ రవి నాయక్, అంబేద్కర్ సంఘం మండల సీనియర్ నాయకులు దుమల్ల రమేష్, కొండుకూరి ప్రభుధా స్, మేకల మాణిక్యం, మేకల అక్షయ్ కుమార్, జం గం రవి, దుమల్ల ప్రవీణ్, కొండుకూరి రాజు, కుంద నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి అమలు చేయకుండా చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర ): అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా చేతులెత్తేసిందని మాజీమంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం భారత రాష్ట్ర సమితి క్యాంపు కార్యయంలో మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ల వారీగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. అబద్ధాలు, అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఇలా హామీలిచ్చి అందర్నీ మోసం చేస్తుందని ఆనాడే చెప్పామని.. అన్నట్లుగానే రెండేళ్లలో రేవంత్ రెడ్డి ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందర్నీ మోసం చేశాడని తెలిపారు. వృద్ధుల నుంచి మొదలు ఆడబిడ్డల వరకు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు.. ఇలా అందర్నీ రేవంత్ రెడ్డి మోసం చేస్తూనే ఉన్నాడని అన్నారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న అన్ని వర్గాలు ఈరోజు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.కాంగ్రెస్.. భాజపా కలిసి ఎన్నికల్లో పోటీచేస్తున్నాయని అన్నారు.అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఒకవేళ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్లీ అదే మోసం కొనసాగుతుందని హెచ్చరించారు. కేసీఆర్ వస్తేనే ఈ రాష్ట్రం బాగుపడుతుందని.. రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం అందరు సమిష్టిగా పని చేయాలనీ కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణంలో ఉన్న పనులు చాలా వరకు ఆగిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని పూర్తి చేయలేదు. ప్రజల్లోకి వీటిని తీసుకెళ్లాలి. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే నిలిచిన అభివృద్ధి పనులు పూర్తి చేయడంతో పాటు హైదరాబాద్ తో సమంతరంగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేస్తాం. కార్యక్రమం లో పుర ఎన్నికల పరిశీలకులు అలీ మాస్కతి, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కార్పొరేషన్ పై గులాబీ జెండా ఎగురవేస్తా

## మాజీ ఎమ్మెల్యే కంచర్ల బూపాల్ రెడ్డి

నల్గొండ బ్యూరో జనవరి 28(విజన్ ఆంధ్ర): 18 మంది కార్పొరేటర్ అభ్యర్థులతో తొలి జాబితా విడుదల కంచర్ల భూపాల్ రెడ్డి కామెంట్స్ నల్గొండ మున్సిపాలిటీని గతంలో కాంగ్రెస్ పాలకులు నిర్లక్ష్యం చేశారు. నల్గొండను సుందర నగరంగా మార్చింది బిఆరెస్ పార్టీ తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్ నల్గొండ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేశారు. 1300 కోట్లతో పట్టణంలో ఐటి హబ్, మెడికల్ కళాశాల,రోడ్ల అభివృద్ధి, త్రాగు నీరు, శానిటేషన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజి,ట్రాఫిక్ జంక్షన్ లు,అభివృద్ధి చేసుకున్నాం.కే టి ఆర్ ప్రత్యేక చొరవ తో వందల కోట్ల నిధులు తెచ్చి నల్గొండ అభివృద్ధి చేసుకున్నాం కార్పొరేషన్ కు అర్హత వచ్చింది అంటే అది బిఆరెస్ చొరవే అందరి సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ను మంత్రి క్యాంపు కార్యాలయం గా మార్చుకున్నారు. ఫ్లై ఓవర్, ఔటర్ రోడ్డు కాంట్రాక్టర్ లను బెదిరించి వసూలు చేసిన డబ్బులతో స్కూల్ కట్టి వాళ్ల పేరు పెట్టుకున్నారు. 36 కోట్ల నిధులతో ఎన్ జి కళాశాల అభివృద్ధికి నిధులు తీసుకొచ్చినం కళా భారతి కి 90 కోట్ల నిధులు శాంక్షన్ ఐయింది కానీ పనులు ప్రారంభం కాలేదు ఛాయా సోమేశ్వరాలయం అభివృద్ధి పనులకు టెండర్ ఎందుకు పిలువడంలేదు నల్గొండ మున్సిపల్ అభివృద్ధి కి బిఆరెస్ కట్టుబడి ఉంది.నల్గొండ అభివృద్ధికి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చినవని ఆర్ అండ్ బి మినిస్టర్ ను అడుగుతున్న నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కామెంట్స మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

కాంగ్రెస్ నిర్లక్ష్యంపై కంచర్ల ఆరోపణ

నల్గొండ అభివృద్ధి బీఆర్ఎస్ ఘనత కేసీఆర్ దత్తతతో పట్టణాభివృద్ధి 1300 కోట్లతో మౌలిక సదుపాయాలు

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం కంచర్ల భూపాల్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నల్గొండ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు



చేశారు. గతంలో నల్గొండ మున్సిపాలిటీని కాంగ్రెస్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నల్గొండను సుందర నగరంగా తీర్చిదిద్దామని తెలిపారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండను దత్తత తీసుకుని సమగ్ర అభివృద్ధి చేశారని కంచర్ల పేర్కొన్నారు. దాదాపు రూ.1300 కోట్లతో పట్టణంలో ఐటీ హబ్, మెడికల్ కళాశాల, రోడ్ల అభివృద్ధి, తాగునీరు, శానిటేషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ట్రాఫిక్ జంక్షన్ల నిర్మాణం జరిగిందన్నారు.కేటీఆర్ ప్రత్యేక చొరవతో వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి నల్గొండ అభివృద్ధి చేశామని చెప్పారు. నల్గొండకు కార్పొరేషన్ అర్హత రావడమంటే అది పూర్తిగా బీఆర్ఎస్ చొరవ వల్లేనని స్పష్టం చేశారు.ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఆర్అండ్బి గెస్ట్ హౌస్‌ను మంత్రి క్యాంపు కార్యాలయంగా మార్చుకున్నారని ఆరోపించారు. ఫ్లైఓవర్, ఔటర్ రోడ్డు పనుల కాంట్రాక్టర్లను బెదిరించి వసూళ్లు చేసి, ఆ డబ్బులతో స్కూల్ నిర్మించి తమ పేర్లు పెట్టుకున్నారని విమర్శించారు.ఎన్?జీ కళాశాల అభివృద్ధికి రూ. 36 కోట్ల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. కళాభారతి అభివృద్ధికి రూ. 90 కోట్లు మంజూరైనా ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఛాయా సోమేశ్వరాలయ అభివృద్ధి పనులకు ఇప్పటివరకు టెండర్లు ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు.నల్గొండ మున్సిపల్ అభివృద్ధికి బీఆర్ఎస్ పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేసిన కంచర్ల బూపాల్ రెడ్డి నల్గొండ అభివృద్ధికి ఇప్పటివరకు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని ఆర్అండ్బి మంత్రిని ప్రశ్నించారు. అభ్యర్థుల జాబితా 3, వ డివిజన్ పేర్ల మల్లేశ్వరి అశోక్ ఎస్సీ ఉమెన్. 7, వ డివిజన్.. మారగోని భవాని గణేష్... జనరల్ వుమెన్. 9వ డివిజన్, బాణావతి దీప్లా నాయక్ ఎస్టీ జనరల్,11వ డివిజన్, దండంపల్లి సుజాత సత్తయ్య జనరల్ వుమెన్ 13వ, డివిజన్, గుండ్రెడ్డి రాధిక యుగంధర్ రెడ్డి జనరల్ 15వ డివిజన్ దొడ్డి రమేష్, ఎస్సీ జనరల్. 16వ డివిజన్ ఏర్పుల తర్షణ రవి ఎస్సీ ఉమెన్. 17వ డివిజన్ మందడి లిఖిత సైదిరెడ్డి జనరల్ వుమెన్. 20 వ డివిజన్ సిపిఎం. 21వ డివిజన్ అఫ్జల్ ఖాన్ జనరల్ 25వ డివిజన్ మాతంగి ఉమాదేవి జనరల్ ఉమెన్ 26వ డివిజన్ నాజ్మీన్ బీసీ ఉమెన్. 27వ డివిజన్ షమీనా సుల్తానా, జమాల్ ఖాద్రి, బీసీ ఉమెన్. 31వ డివిజన్ మిరియాల జ్యోతి స్వామి జనరల్ వుమెన్. 38వ డివిజన్ అల్లి గౌతమి శివశంకర్ బీసీ ఉమెన్. 39 వ డివిజన్ అల్లి వేణు యాదవ్ బీసీ జనరల్. 42వ డివిజన్ ఎం అనురాధ నాగరాజు జనరల్ వుమెన్. 47వ డివిజన్, సింగం లక్ష్మీ రామ్మోహన్ జనరల్ మహిళ ఈ ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్సీ ఎం సి కోటి రెడ్డి, జెపి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, నల్లగొండ మాజీ శాసన సభ్యులు నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డితో పాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, సింగం రామ్మోహన్,అభిమన్యు శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, నల్గొండ కనగల్ మండలపార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య దేప వెంకటరెడ్డి, వంగాల సహదేవరెడ్డి,నార బోయిన బిక్షం, కత్తుల సంజీవ సయ్యద్ జాఫర్ కందుల లక్ష్మయ్య బడుపుల శంకర్ ఊట్కూరు సందీప్ రెడ్డి తోపాటు తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నోడల్ అధికారులకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు



నల్గొండ బ్యూరో జనవరి 28(విజన్ ఆంధ్ర): బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా నోడల్ అధికారులకు బాధ్యతలను అప్పగించడం జరిగిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులందరూ ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావడమే కాకుండా , వారి అంశానికి సంబంధించిన బాధ్యతలను ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యం చేయకుండా నిర్వహించాలని తెలిపారు .ప్రతినోడల అధికారి ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని వారు చేసే విధులకు సంబంధించి ముందే ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, ఆయా మున్సిపాలిటీ స్థాయిలో ప్రతి అంశానికి ఒక నోడల్ అధికారిని నియమించడం జరిగిందని, జిల్లా స్థాయి నోడల్ అధికారి వారితో సమన్వయం చేసుకుని విధులు నిర్వహించాలని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నల్గొండ జిల్లాలో ఏ మున్సిపాలిటీ లోను రీకౌంటింగ్ కి అవకాశం ఇవ్వొద్దని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తు.చ తప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల విధులలో ఎవరు నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించమని హెచ్చరించారు. అదనపు ఎస్పీ రమేష్, మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆదిత్య, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, నోడల్ అధికారులు ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా ,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు






నల్గొండ బ్యూరో జనవరి 28(విజన్ ఆంధ్ర): బుధవారం అయన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ మరియు మీడియా కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ ను ఆయా మున్సిపల్ కేంద్రాల్లో జారీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని, 30 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈనెల 31న నామినేషన్ల పరిశీలన , ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మూడు లక్షల 9 వేల97 మంది ఓటర్లు ఓటు వేసేందుకు గాను 162 వార్డులలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తగినంత మంది ఆట ఓ, ఏ ఆర్ ఓ లు, సిబ్బందిని నియమించామని, ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమాలని కఠినంగా అమలు చేస్తున్నామని, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండి చురుకుగా పని చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో 50 వేలకు మించి ఎక్కువ డబ్బును, అలాగే ఆధారాలు లేని గిఫ్ట్ ఆర్టికల్స్ ను తీసుకు వెళ్లేందుకు అనుమతి ఉండదని, సరైన ఆధారాలు చూపిస్తే సరిపోతుందని వెల్లడించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 18004251422 కు తెలియ చేయాలని, అలాగే సోషల్ మీడియా లో వచ్చేఅసత్య వార్తలు, ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలన్నారు.జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, నగదు, మద్యం వంటివి పంపిణీ కాకుండా నిఘా ఉంచుతామని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఇతర బృందాలను అప్రమత్తం చేశామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. అంతకుముందు మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు.

# మహబూబాబాద్‌లో బి.ఆర్.ఎస్ భారీ ర్యాలీ

## 2000 మందితో నామినేషన్ దాఖలు చేసిన గుగులోత్ నరేష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28 (విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజున బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక 17వ వార్డు బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోత్ నరేష్ తన నామినేషన్ దాఖలు చేసేందుకు సుమారు 2000 మంది పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి పట్టణంలో ఘన ర్యాలీగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రానికి చేరుకున్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో 17వ వార్డు మాజీ కౌన్సిలర్ యాళ్ల పుష్పలత రెడ్డి గుగులోత్ నరేష్‌కు ప్రతిపాదకురాలిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా గుగులోత్ నరేష్ మాట్లాడుతూ, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కె.సి.ఆర్ నాయకత్వంలో మహబూబాబాద్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులే తన గెలుపుకు నిదర్శనమని, ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, శంకర్



నాయక్, మాజీ ఎంపీ మాలోత్ కవిత, యాళ్ల మురళీధర్ రెడ్డి , పీఏసీఎస్ మాజీ చైర్మన్ నాయని రంజిత్, మార్కెట్ వైస్ ఛైర్మన్ సుదగాని మురళి, పార్టీ సీనియర్ నాయకులు పరకాల శ్రీనివాస్ రెడ్డి, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, లునావత్ అశోక్, దారా యాదగిరి రావు, కొండ్రు ఏల్లయ్య తదితర ముఖ్య నాయకులు, పార్టీ సీనియర్ కార్య కర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ల తొలి రోజునే ఇంత భారీ స్థాయిలో ప్రజా సమీకరణ జరగడంతో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి


ఖమ్మం, జనవరి 28 ( విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర ప్రజల విద్య,ఉపాధి అవకాశాల అభివృద్ధి కోసం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి 10 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని ఓడ్డె ఓబన్న జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ సోమరాజ్ , వడ్డెర సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు బత్తుల వీరబాబు డిమాండ్ చేశారు. ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు కుంచపు కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వల్లెపు సోమరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వడ్డెర



యవతకు ఉపాధి కల్పన కోసం వడ్డెర కార్పొరేషన్ ద్వారా 70% సబ్సిడీతో రుణాలు మంజూరు చేసి జేసిపిలు, క్వారీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో గత ఉమ్మడి రాష్ట్రంలో వడ్డెర సొసైటీలకు 15% రిజర్వేషన్ లు ఉండేవని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వడ్డెర సొసైటీల రిజర్వేషన్లను తొలగించి వడ్డెర్లకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో బిసిలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ప్రభుత్వ హామీలో భాగంగా వడ్డెర్ల వృత్తిలో భాగంగా ప్రభుత్వ కాంట్రాక్ట్ పనుల్లో 15% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామంలో ఉన్న వడ్డెర సొసైటీలకు రెండు కోట్ల రూపాయల రుణాలను ఇవ్వాలనే డిమాండ్ తో తెలంగాణ వడ్డెర జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. 57వ డివిజనందు వడ్డెర సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 57వ డివిజన్ అధ్యక్షుడిగా అలకుంట ఎల్లయ్య , కార్యదర్శిగా సంపంగి రాములు, ఉపాధ్యక్షులుగా గోగుల మల్లేష్ , దండగుల మధు , కమిటీ సభ్యులుగా సంపంగి రాజా, ఆలకుంట్ల వెంకన్న, దండగల రమేష్, అలకుంటరాములు, వల్లెపు వెంకన్న, ఆలకుంట నాగేశ్వరరావు, ఆలకుంట శ్రీను ఎన్నికయ్యారు.

# ఘనంగా ప్రారంభమైన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర





ములుగు జనవరి 28 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మేడారం: ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క–సారలమ్మ మహాజాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జాతర తొలిరోజు ఆచారాల ప్రకారం కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరిగింది.

ముఖ్య విశేషాలు:

గద్దెల శుద్ధీకరణ: బుధవారం ఉదయం 11:00 నుండి 12:00 గంటల మధ్య సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు. ఆదివాసీ సంప్రదాయం: గొట్టు గోత్రాల ప్రకారం, ఆదివాసీ సాంప్రదాయ పద్ధతుల్లో పీఠ ముగ్గులు వేసి అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చీర సారెలను సమర్పించి ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సారలమ్మ రాక: సాయంత్రం 5:00 నుండి 6:00 గంటల సమయంలో కన్నెపల్లి నుంచి హనుమంతుని రక్షా కవచం (నీడ) లో సారలమ్మ దేవత బయలుదేరి, రాత్రి 9:00 నుండి 10:00 గంటల మధ్య మేడారం గద్దెలకు చేరుకున్నారు.

దేవతల ఆగమనం: అదేవిధంగా కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను పూజారులు మేడారం గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టించారు.


కళ్యాణ మహోత్సవం: మాఘ శుద్ధ పౌర్ణమి వెన్నెలలో సమ్మక్క అమ్మవార్లకు, పగిడిద్ద రాజులకు ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మేడారం ప్రధాన పూజారి సిద్ధబోయిన అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. భక్తులందరూ అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని, ప్రభుత్వం మరియు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

# "సంపూర్ణత అభియాన్ - 2.0" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్. చెరుకూరి**

**ఫిబ్రవరి 2న జిల్లా కేంద్రంలో కార్యక్రమ ప్రారంభోత్సవం**

**ఫిబ్రవరి నుండి ఏప్రిల్ వరకు మూడు నెలల పాటు వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు**




కడప, జనవరి 28 (విజన్ ఆంధ్ర) ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనలో భాగంగా.ఫిబ్రవరి 2వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "సంపూర్ణత అభియాన్ – 2.0" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమ ప్రారంభోత్సవ సన్నాహాలు, ఆకాంక్ష జిల్లా, బ్లాకులలో కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ"సంపూర్ణతా అభియాన్ 2.0" ఫోకస్ ఇండికేటర్లయిన ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం సంబంధిత రంగాల సేవలలో మెరుగుదల కోసం ఆయా ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలల్సి ఉంటుందన్నారు.ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో ఆకాంక్ష జిల్లా మరియు ఆకాంక్ష బ్లాకుల స్థాయిలో ఆయా ఇండిక్టేటర్లలో సేవల మెరుగుపై విస్తృత అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులలో అన్ని శాఖల జిల్లా అధికారులు, సంబందిత శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలను తప్పకుండా భాగస్వామ్యం చేయాలన్నారు.గత ఏడాది జిల్లాలో చేపట్టిన "సంపూర్ణతా అభియాన్ 1.0" కార్యక్రమాన్ని నీతీ ఆయోగ్ సూచించిన. 1) వైద్యం మరియు ఆరోగ్య రంగంలో ప్రెగ్నన్ట్ ఉమెన్ సమస్యలు 2) బాలింత తల్లుల పోషకాహార సమస్యలు.3) ఎడ్యుకేషన్ లో మౌలిక సదుపాయలు. 4) వ్యవసాయములో సాయిల్ హెల్త్ కార్డులు పంపిణి.5) గ్రామీణాభివృద్ధి రంగాలలో ూఎ+ూ గ్రూపులకు బ్యాంకు రుణాలు అందజేయుట మొదలైన ప్రమాణికాల్లో జిల్లాలో 100% పైగా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సంతృప్తి కరంగా అధిగమించగలిగామన్నారు. అదే స్ఫూర్తితో "సంపూర్ణతా అభియాన్ 2.0" కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు ఆకాంక్ష జిల్లా, బ్లాకులకు కలిపి కడప జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 2వ తేదీన "సంపూర్ణత అభియాన్ – 2.0" కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభోత్సవం చేసేందుకు ఏర్పాట్లు సన్నద్ధం చేయాలన్నారు.నీతీ ఆయోగ్ చేపట్టిన "సంపూర్ణత అభియాన్ 2.0"ముఖ్య ఉద్దేశ్యం మేరకు 6 అంశాల్లో రానున్న మూడు నెలల కాలంలో (ఫిబ్రవరి 2026 నుండి ఏప్రిల్ 2026 వరకు) 100% సంతృప్తికర స్థాయిలో జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి హాజరతయ్య, ఏడిపి నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఐసిడిఎస్ పిడి రమాదేవి, నైపుణ్య శిక్షణ జిల్లా కో ఆర్డినేట్ వినీల్ కుమార్, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ శ్రీకాంత్, జ్యోతిక తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం




చేవెళ్ల,జనవరి 28 (విజన్ ఆంధ్ర): రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. మొత్తం 18 వార్డులు ఉన్న మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ కోసం అధికారులు ఆరు కేంద్రాలను ఏర్పాటు చేశారు. తొలి రోజే పలువురు అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ తరఫున తొమ్మిది మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, బీజేపీ నుంచి ఒకరు, సీపీఐ పార్టీ నుంచి ఒకరు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియ సక్రమంగా కొనసాగేందుకు మున్సిపల్ కార్యాలయానికి కొంత దూరంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ తెలిపారు.

# మెదక్ మున్సిపల్ వార్డ్ పరిశీలకులుగా ఎస్ ఆర్ ప్రసాద్ నియామకం



మల్కాజిగిరి, జనవరి 28, (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల తో మెదక్ మున్సిపాలిటీ ఎలక్షన్ లో భాగంగా వార్డ్ నెంబర్ 1,2,3 ల్లో పరిశీలకులుగా నేరేడ్ మెట్ కు చెందిన కాంగ్రెస్ నాయ కులు ఎస్ ఆర్ ప్రసాద్ నియమితులైనారు. బుధవారం ఆయన, నేరేడ్ మెట్ డివిజన్ నాయకులతో కలిసి వార్డ్ నెంబర్ 1,2,3 ల్లో పర్యటించారు.అంతకు ముందు ఆయన, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ ప్రచారం లో నేరేడ్ మెట్ 188 డివిజన్ కాంగ్రెస్ నాయకులు యాది, దేవేందర్, రాజేష్, గోవర్ధన్ పాల్గొన్నారు

# బడ్జెట్ అంకెల్లో 'మాయాజాలం'..పేదల బతుకుల్లో అంధకారం

## విద్య, వైద్యంపై పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట..!

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మన నీళ్లు, మన నిధులు మనకు దక్కుతాయని, మన బిడ్డల చదువులు, మన కుటుంబాల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆశించిన సామాన్యుడికి నేడు నిరాశే మిగులుతోంది. బడ్జెట్ ప్రసంగాల్లో వేల కోట్లు కేటాయిస్తున్నామని గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు, తీరా ఆ నిధులను ఖర్చు చేయడంలో మాత్రం దారుణమైన నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలను పరిశీలిస్తే, విద్య మరియు వైద్య రంగాల్లో ఈ పాలకుల చిత్తశుద్ధి ఎంతటిదో బట్టబయలవుతోంది.

వైద్య రంగం: నిధుల 'పొదుపు' పేరుతో ప్రాణాలతో చెలగాటం! ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల కొరత, శస్త్రచికిత్స సామగ్రి లేక పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి అప్పుల పాలవుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం కేటాయించిన నిధులను కూడా ఖర్చు చేయకుండా వెనక్కి తీసుకుంటోంది.

**మందుల కొనుగోలులో భారీ కోత:** 2023–24 బడ్జెట్‌లో ప్రభుత్వ ఆసుపత్రుల కోసం మందుల కొనుగోలుకు ?377.43 కోట్లు కేటాయించగా, వాస్తవంగా ఖర్చు చేసింది కేవలం ?283.08 కోట్లు మాత్రమే. అంటే సుమారు 94.36 కోట్లను ప్రజల ఆరోగ్యానికి ఖర్చు చేయకుండా ప్రభుత్వం మిగిల్చేసింది.

**ప్రాణ రక్షక మందుల నిర్లక్ష్యం:** 2018–19లో లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ కోసం ?12 కోట్లు కేటాయిస్తే, వాడింది కేవలం ?2.23 కోట్లు మాత్రమే. అదే ఏడాది మొత్తం మందుల బడ్జెట్‌లో 280.45 కోట్ల నిధులు ఖర్చు చేయకుండా వదిలేశారు. సర్జికల్ సామగ్రి దుస్థితి: ఆపరేషన్లకు అవసరమయ్యే పరికరాల కోసం 2017–18లో ?20 కోట్లు కేటాయించి, ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మొత్తం నిధులను వెనక్కి మళ్లించారు (Nil Expenditure). 2023–24లో కూడా సర్జికల్ సామాగ్రి కోసం కేటాయించిన నిధుల్లో 21.64 కోట్లు పొదుపు పేరుతో మిగిల్చారు.

**విద్యారంగం: అక్షర జ్ఞానంపై అంకెల్లో మోసం!** విద్యా రంగానికి సంబంధించి బడ్జెట్ కాగితాల్లో భారీ మొత్తాలను చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రతి ఏటా వందల కోట్లు ఖర్చు కావడం లేదు.

**మిగిలిపోతున్న నిధులు:** 2023–24లో విద్యా రంగానికి ?21,053.46 కోట్లు కేటాయించగా, వాస్తవ వ్యయం19,275.95 కోట్లు మాత్రమే. అంటే ?1,777.51 కోట్ల రూపాయలు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఖర్చు చేయకుండా వెనక్కి పంపారు.

**మౌలిక సదుపాయాల కొరత:** పాఠశాల విద్యాశాఖలో 'సమగ్ర శిక్ష', 'మధ్యాహ్న భోజన' పథకాలకు కేటాయించే నిధుల్లో ప్రతి ఏటా 15% నుండి 25% వరకు కోత పడుతోంది. ఇది విద్యార్థులకు అందాల్సిన కనీస సౌకర్యాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**ఉన్నత విద్యలో కోతలు:** ఉన్నత మరియు సాంకేతిక విద్యా విభాగాల్లో ప్రతి ఏటా సుమారు 30% నుండి 50% నిధులు పొదుపు పేరుతో ప్రభుత్వం వెనక్కి తీసుకుంటోంది.

**శిశు సంరక్షణ: తల్లికి, బిడ్డకు అందని సంక్షేమం!** తల్లి మరియు శిశు ఆరోగ్యం కోసం ఉద్దేశించిన పథకాల్లో నిధుల దారుణంగా పక్కదారి పడుతున్నాయి.

**కేసీఆర్ కిట్ వైఫల్యం:** 2023–24 బడ్జెట్‌లో అమ్మ ఒడి (KCR) కోసం 329.93 కోట్లు కేటాయించగా, ఖర్చు చేసింది కేవలం 3.84 కోట్లు మాత్రమే. అంటే దాదాపు 98% నిధులను ప్రభుత్వం ఖర్చు చేయలేదు.

**న్యూట్రిషన్ కిట్:** ఇదే ఏడాది న్యూట్రిషన్ కిట్ కోసం కేటాయించిన 150.94 కోట్లలో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మొత్తం నిధులను వెనక్కి తీసుకున్నారు.

**అంగన్‌వాడీ కేంద్రాలు:** 2018–19లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం కోసం కేటాయించిన ?15 కోట్లను ఒక్క పైసా కూడా వాడకుండా వెనక్కి పంపారు.

**రాబోయే బడ్జెట్ లో మేము డిమాండ్ చేస్తున్న మార్పులు:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను:

**విద్యా రంగానికి 15% వాటా:** మొత్తం బడ్జెట్‌లో విద్యా రంగానికి కనీసం 15% నిధులను కేటాయించాలి మరియు కేటాయించిన ప్రతి పైసా ఖర్చు చేయాలి.

**వైద్యానికి 10% నిధులు:** ప్రజల ఆరోగ్య భద్రత కోసం బడ్జెట్‌లో 10% కేటాయింపులు ఉండాలి. ఆసుపత్రుల్లో మందులు, సర్జికల్ సామాగ్రి కొరత లేకుండా చూడాలి.

**పొదుపు పేరుతో వెనక్కి తీసుకోవడం ఆపాలి:** నిధులు మిగిల్చామని గొప్పలు చెప్పుకోవడం కాదు, అవి ఖర్చు కాకపోవడం వల్ల సామాన్యుడికి జరిగిన నష్టానికి బాధ్యత వహించాలి.

**పారదర్శకత:** విద్యా, వైద్య నిధుల ఖర్చుపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి శ్వేతపత్రం విడుదల చేయాలి.

పాలకులారా.. అంకెల్లో మాయాజాలం ఆపండి! ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల భవిష్యత్తుపై నిర్లక్ష్యం వహిస్తే తెలంగాణ సమాజం మిమ్మల్ని క్షమించదు. రాబోయే బడ్జెట్‌లోనైనా బడుగు, బలహీన వర్గాల కోసం చిత్తశుద్ధితో నిధులు కేటాయించి, ఖర్చు చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

**వ్యాసకర్త :** బందారపు నర్సయ్య గౌడ్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ.

## బీబీపేట కన్యాక పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం...




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని నగరేశ్వర దేవాలయం లోని ప్రతిష్టించిన శ్రీ కన్యక పరమేశ్వరి ప్రథమ వార్షికోత్సవం ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించినట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ బాశెట్టి నాగేశ్వర్ తెలిపారు. ఉదయం స్థానిక మార్కండేయ మందిర్ నుండి ఆర్యవైశ్యులు సతీ సమేతంగా ఊరేగింపు, పుణ్యవచనం, గణపతి పూజ, హోమం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుండి భక్తుల సందడితో కిటకిటలాడింది. ఆలయంకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఆలయంకు ధ్వజస్తంభం, ఇత్తడి తొడుగు నిర్మాణంకు మాసానిపల్లి చంద్రశేఖ పేరమండ్ల సుమారు రెండు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. వారి దంపతులను ఆలయ కమిటీ శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారికి పి ఆర్ టి యు వినతి పత్రం

ఖమ్మం ఆర్ సి, జనవరి 28( విజన్ ఆంధ్రా): జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఖమ్మం జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు కట్ట శేఖర్ కోరారు. బుధవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ ని కలిసి పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ అందించి ఉపాధ్యాయుల సమస్యలను నివేదించారు. వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందించారు. ఈ సమస్యల పరిష్కారం పట్ల జిల్లా విద్యాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు, ఖమ్మం నగర అధ్యక్షులు పుసులూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శాంత రెడ్డి, ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బి రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా జరిగేలా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశానికి ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 31వ తేదీన నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, 9వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి ప్రచారం నిలుపుదల, 11వ తేదీన పోలింగ్, 13వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని తెలిపారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో 20 వార్డులకు 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు 85 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి 2 స్టాటిస్టిక్, 1 ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందాలు, కాగజ్ నగర్ మున్సిపాలిటీకి 2 స్టాటిస్టిక్, 1 ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. నామినేషన్లు స్వీకరించేందుకు రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 8500844365 నెంబర్ 24 గంటల పాటు పనిచేస్తుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో వీడియోగ్రఫీ ఉంటుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నను తెలిపారు. జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు బందోబస్తు పూర్తి ఏర్పాట్లు, పోలింగ్ ముందు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు చేయడం జరుగుతుందని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సమస్యాత్మక ప్రాంతాలలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ చేపడతామని తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ర్యాలీలు, సభల అనుమతుల కొరకు 48 గంటల ముందే దరఖాస్తు చేసుకోవాలని, ప్రచారంలో వినియోగించే లౌడ్ స్పీకర్లకు ఎస్. డి. పి. ఓ. ల వద్ద అనుమతి పొందాలని తెలిపారు. లైసెన్సుడ్ ఆయుధాలు కలిగిన వారు తిరిగి డిపాజిట్ చేయాలని, ఇతర వివరాలకు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ – పోలీస్ శాఖ నెంబర్ 8712670505 లో సంప్రదించాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఉపాధి పథకం పేరు మార్చడం మోదీ ప్రభుత్వానికి తగదు ఉపాధి హామీ పథకం మార్చడానికి వీలు లేదు

### ఘాటుగా స్పందించిన - ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్

(విజన్ ఆంధ్ర) 28: చిన్నశంకరంపేట మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మోదీ మార్చడం తగదని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం చిన్న శంకరంపేట మండలం కోర్పో పల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పాల్గొనగా, ఆమె మాట్లాడుతూ 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్రంలో ప్రవేశపెట్టిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీని తీసుకొచ్చినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిసిసి ప్రతినిధి అనిల్, పీసీసీ ప్రతినిధి ముబాకర్ అలీ ఖాన్, దండాలయ్య చైర్మన్ సుహాసిని, దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచుల ఫోర్సం మండల అధ్యక్షుడు అలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, సర్పంచ్ పుల్లారావు తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



## ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి...

### నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి..

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా, లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు.నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని,అధికారులను ఆదేశించారు.అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీఓలు శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మేరా యువభారత్ జిల్లా యువజన వ్యవహారాలు

సంగారెడ్డి జిల్లా, జనవరి 28, (విజన్ఆంధ్రప్రతినిధి): మేరా యువభారత్ సంగారెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అక్షర స్కూల్ (గ్రౌండ్) లో మై భారత్ మై ఓటు మరియు 18 ఓటు అర్హత లో విద్యార్థుల తో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా యువజన అధికారి ఎం రంజిత్ రెడ్డి మేరా యువభారత్ సంగారెడ్డి జిల్లా కార్యక్రమ అధికారి జి కిరణ్ కుమార్ , ప్రిన్సిపాల్ రాజయ్య బి. ఎల్. లక్ష్మి, సాయి రామ్ ,ఇతర అధికారులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో రాజ్యాంగ నిబంధనలు పార్లమెంటు శాసనాలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తారని అందుకు గాను స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల సంఘం పనిచేస్తుందని ఇది 1950 జనవరి 25 నుండి అమలులోకి వచ్చిందని అన్నారు. 2011 నుంచి ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా ప్రభుత్వం నిర్వహిస్తున్నదని ప్రతి సంవత్సరము 18 సంవత్సరములు దాటినటువంటి కొత్తగా ఓటు హక్కు పొందే వారికి ఓటరు జాబితాలో వారి పేర్లను నమోదు చేసుకోవాలని వారికి ప్రజాస్వామ్యంలో ఓటు విలువ తెలియజేస్తూ ప్రతి ఒక్కరిని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా వారికి నచ్చినటువంటి వ్యక్తులను ఎన్నుకొని చట్టసభలకు పంపుతారని అలా ఎన్నుకోబడిన అటువంటి నాయకులే ప్రభుత్వాన్ని నడుపుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అన్నారు. మరి ఇంతటి ప్రాముఖ్యం ఉన్నటువంటి ఎన్నికలను స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా నిర్వహించడం ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని ఈ దినోత్సవాన్ని 2011 జనవరి 25 నుంచి నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా ప్రతి సంవత్సరము అర్హత కలిగినటువంటి 18 సంవత్సరాలు దాటిన యువతీ యువకులను ఓటర్లుగా నమోదు చేస్తూ వారికి ఓటరు ఐడి కార్డులను అందజేస్తున్నామని, ప్రతి గ్రామం నుండి కూడా బ్లాక్ స్థాయి అధికారులు వారిని గుర్తించి వారిని ఓటర్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ప్రతి ఒక్కరు కూడా ఎన్నికలు జరిగినప్పుడు తప్పకుండా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకునే విధంగా మరియు ఓటు శాతాన్ని పూర్తిస్థాయిలో పెరిగే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు పాల్గొనడం జరిగింది.

## ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి : అడిషనల్ కలెక్టర్ పాండు

### నిఘా బృందాలకు దిశానిర్దేశం

సంగారెడ్డి జిల్లా, జనవరి 28 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు. మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ,జోనల్ అధికారుల విధులు,బాధ్యతలు, పీసీకో పాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రైనింగ్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టీ, ఎఫ్ ఎస్ టీ. అధికారులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుంది

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, జనవరి 28,(విజన్ ఆంధ్ర): జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం సాయంత్రం, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి భైంసా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. తొలుత కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ వేసే వారికి అవసరమగు తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు.అనంతరం వార్డుల వారిగా ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కౌంటర్లు తిరుగుతూ, నామినేషన్ల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల నామినేషన్ల సరళి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ, నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు వివిధ రకాల ప్రభుత్వ ధృవీకరణ పత్రాలు అవసరమవుతాయని, అధికారులు వారికి అవసరమైన పత్రాలు వెంట వెంటనే అందించాలని సూచించారు. ఈ నామినేషన్ల కేంద్రం తనిఖీలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా ఎఎస్పీ రాజేష్ మీనా, తహసిల్దార్ ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్
- మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష
- ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి జిల్లా, జనవరి 28, ( విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులవ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# అక్రమాలను రూఢీచేస్తున్న రిపోర్టులు..!

**సర్వే నెంబర్ 69 స్థలానికి రెండు నివేదికలు**

**రెవెన్యూ ఆదికారుల నిర్వాకం.. వక్ఫ్ భూమికి పంగనామం**

**సంబంధం లేని సర్వే నెంబర్ల మాటున రిజిస్ట్రేషన్?కు..**

**గత తహశీల్దార్, ప్రస్తుత డిప్యూటీ తహసీల్దార్ 'ఘన'కార్యలివీ..**

**బోడుప్పల్?లో భూమాఫియాకు తలుపులు తెరిచిన ఓ బిల్డర్**






**'ఇస్తినమ్మా వాయనం.. పుచ్చుకుంటినమ్మా వాయనం' అన్నట్టుగా మారింది బోడుప్పల్ పరిధిలో భూ మాఫియా తీరు..! ఏకంగా ప్రభుత్వ అధికారులనే ప్రసన్నం చేసుకుని వారి సహాయ సహకారాలతో కోట్ల రూపాయల స్థలాలను మరో కంటపడకుండా కొల్లగొట్టేందుకు ఎంతకైనా తెగిస్తున్నారు. ప్రభుత్వం నిర్ధారించిన పత్రాలనే తారుమారు చేస్తూ, పైస్థాయి అధికారులను పక్కదోవ పట్టిస్తూ అప్పనంగా సొమ్ముచేసుకోవాలనే కుతంత్రాలకు తెరతీశారు. మూడేళ్ల వ్యవధిలోనే ఒకే స్థలానికి రెండు నివేదికలు రూపొందించిన వైనమే భూ అక్రమాలను రూఢీ చేస్తోంది. గతంలో పనిచేసిన ఓ ఉన్నతాధికారి.. ప్రస్తుతం అదే కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న మరో అధికారి.. వారికి అనుబంధంగా మరో ఉద్యోగి.. వెరసి భూ బాగోతాలకు ఊతమిచ్చే ముగ్గురు మొనగాళ్లలా మారడం చర్చనీయాంశంగా మారింది.**



మేడిపల్లి, జనవరి 27(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ పరిధిలోని సర్వే నెంబర్ 69లో ఓ రెండెకరాల స్థలం వక్ఫ్ బోర్డు రికార్డులో చూపెడుతుండగా.. ఓ బిల్డర్, మరికొందరు కుమ్మక్కై దానిలో లేఅవుట్ చేసి ప్లాట్లుగా మార్చారు. గత మూడు నెలల క్రితం నిర్మాణాలు కూడా షురూ చేశారు. వారికి బోడుప్పల్?కు చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి సహకారం కూడా ఉండటంతో ప్రభుత్వ నిబంధనలన్నీ బేఖాతరు చేస్తూ, ఎలాంటి పర్మిషన్లు లేకుండా నిర్మాణాలకు పూనుకున్నారు. సర్వే నెంబర్ 69లో రెండెకరాల భూమి నిషేధిత జాబితాలో ఉండటమూ దీనికో కారణం. అయితే ఈ స్థలం వక్ఫ్ బోర్డుకు చెందినదని ఫిర్యాదులు వెళ్లడంతో సదరు బోర్డునుంచి కొందరు ఎంక్రోచ్ చేస్తున్నట్టు వక్ఫ్ ఉన్నతాధికారులు నిర్ధారించారు. అయినప్పటికీ స్థానిక ప్రభుత్వ అధికారులు తప్పుడు నివేదికలు రూపొందించి ఈ మొత్తం భూ బాగోతానికి కారణమైనట్టుగా తెలుస్తోంది. అక్రమార్కులతో కుమ్మక్కైన ఓ ఇద్దరు అధికారులు ఏకంగా నిషేధిత స్థలాలకు ఎండార్స్ చేయడం పట్ల ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఒకే భూమికి 2 రిపోర్టులు....!!

సర్వే నెంబర్ 69లో గల వక్ఫ్ భూముల్లో 2022లో కొందరు నిర్మాణాలు చేపట్టబోగా పలువురి నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో అప్పటి రెవెన్యూ సర్వేయర్.. ఆ 36 ప్లాట్లు వక్ఫ్ భూమిలో ఉన్నట్టుగా రిపోర్టు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ఇదే స్థలానికి 2025లో మరో రిపోర్టు రూపొందించారు. సర్వే నెంబర్ 58 పరిధిలో ఈ భూములున్నట్టుగా చూపెడుతూ అక్రమార్కులకు రిజిస్ట్రేషన్ మార్గం సుగమం చేశారు. నిజానికి 58 సర్వే నెంబర్ పరిధిలో నిర్మాణాలన్నీ ఎప్పుడో పూర్తయ్యాయి. కానీ ఈ రెండెకరాల భూమిని 58 సర్వే నెంబర్?లో ఉన్నట్టు కాగితాలపై పెట్టడం గమనార్హం. పక్క సర్వే నెంబర్ మాటున కోట్ల రూపాయల విలువైన భూమిని కాజేసేందుకు పెద్దకుట్రకే తెరలేపినట్టు ఈ రిపోర్టులు ధ్రువీకరిస్తున్నాయి.

ఇద్దరి అధికారులే అసలు సూత్రధారులు...?

గతంలో మేడిపల్లి తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసిన సర్వేయర్.. బోడుప్పల్ పరిధిలోని కొన్ని భూములను నిషేధిత జాబితాలో ఉన్నట్టు రిపోర్టు ఇచ్చారు. ప్రస్తుత సర్వేయర్, గతంలో ఇదేచోట పనిచేసి బదిలీపై వెళ్లిన తహశీల్దార్, ప్రస్తుత డిప్యూటీ తహశీల్దార్ మాత్రం ఓ బిల్డర్, మరికొందరితో కుమ్మక్కై సంబంధం లేని సర్వే నెంబర్ల సాకుతో వారికి రిజిస్ట్రేషన్ చేసేలా చక్కబెడుతున్నారు. తప్పుడు ధ్రువపత్రాలు స ష్టించి కోట్ల రూపాయల భూమికి ఎసరు పెట్టారు. సంబంధం లేని సర్వే నెంబర్లు, వక్ఫ్ బోర్డు నుంచి పొందని ఎనఓసీ, నిషేధిత జాబితాలో ఉన్నా యథేచ్ఛగా




నిర్మాణాలు, సర్వేయర్లు మారగానే మారిపోతున్న రిపోర్టులు.. వంటి పరిణామాలు చూస్తుంటే ఇంకా ఎందెందరి హస్తాలున్నాయోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. వక్ఫ్ భూమిలో పాగా వేయాలనుకుంటున్న సదరు బిల్డర్, మరికొందరి ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

వక్ఫ్ భూములపై సమగ్ర విచారణ జరుపాలి:
గందె విశ్వేశ్వర్ గుప్తా,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

బోడుప్పల్ సర్కిల్ లోని కొందరు నాయకులు అధికారులను మభ్యపెట్టి వక్ఫ్ లొసగులను అసరా చేసుకొని కొల్లగొడుతున్నారు.వక్ఫ్ భూములపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరుపాలి

## అయిజ మునిసిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీటి శ్రీనివాసరావు



అలంపూర్ జనవరి 28(విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదురుగా సామూహిక మార్కెట్ కమిటీలో మున్సిపల్ ఎన్నికల దరఖాస్తులు బుదవారం 28-01-2026 నుండి 30-01-2026 వరకు స్వీకరించుటకు కేటాయించారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగును.నామినేషన్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి మొగులయ్య, సిఐ టాటా బాబు, మున్సిపల్ కమిషనర్ సైదులు, ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు..

## వార్డులల్లో 'రాత్రి' మంతనాలు.. బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్!



మంచిర్యాల,జనవరి 28(విజన్ ఆంధ్ర):క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. మొత్తం 22 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యూహ ప్రతివ్యూహాల్లో మునిగిపోయాయి. ముఖ్యంగా గడిచిన కొద్ది రోజులుగా ఇక్కడ "రాత్రి రాజకీయాలు" జోరందుకున్నాయి. ?గత ఎన్నికల్లో పట్టు సాధించిన బీఆర్ఎస్, ఈసారి కూడా అదే జోరును కొనసాగించాలని భావిస్తోంది. అయితే, రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత జరుగుతున్న మొదటి మున్సిపల్ ఎన్నికలు కావడంతో, గులాబీ శ్రేణులు ఈ పోరును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

?22 వార్డుల్లో బలమైన, ఆర్థికంగా అంగబలం ఉన్న అభ్యర్థులను నిలబెట్టాలని పార్టీ నిర్ణయించింది. సీనియర్ నాయకులు వార్డుల వారీగా పర్యటిస్తూ, అసమ్మతి నేతలను బుజ్జగిస్తున్నారు. రాత్రి వేళల్లో రహస్య సమావేశాలు నిర్వహిస్తూ, గెలుపు గుర్రాల కోసం అన్వేషణ సాగిస్తున్నారు. ?ఎలాగైనా కాంగ్రెస్ పార్టీకి గట్టి పోటీ ఇచ్చి, మెజారిటీ వార్డులను గెలుచుకోవడం ద్వారా తన పట్టును నిరూపించుకోవాలని బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ?మరోవైపు, అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్, క్లీన్ స్వీప్ చేయాలనే పట్టుదలతో ఉంది. అధికార కాంగ్రెస్ హవాను అడ్డుకోవాలని బీఆర్ఎస్, తన పట్టును నిరూపించుకోవాలని కాంగ్రెస్ చూస్తుండటంతో క్యాతన్ పల్లి మున్సిపల్ ఎన్నికలు రణరంగాన్ని తలపిస్తున్నాయి. ఫిబ్రవరి 11న జరిగే పోలింగ్, 13న వచ్చే ఫలితాలు ఈ మున్సిపాలిటీ భవిష్యత్తును తేల్చనున్నాయి

## నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల్లో నేపథ్యంలో ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల జాగ్రత్తతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హనుమంత రావు ఆదేశించారు. బుధవారం భువనగిరి, ఆలేరు, యాదగిరి గుట్ట మోత్కూర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ కౌంటర్లు, హెల్ప్‌డెస్క్, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని భువనగిరి, ఆలేరు యాదగిరి గుట్ట,పోచంపల్లి, మోత్కూర్, చౌటుప్పల్ మున్సిపాలిటీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు.అన్ని పత్రాలు సమగ్రంగా ఉన్నప్పుడే నామినేషన్‌ను స్వీకరించాలని స్పష్టం చేశారు. నామినేషన్ దాఖలులో అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించేలా అవగాహన కల్పించాలని, అవసరమైన సూచనలు ముందుగానే అందించాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్ర పరిసరాల్లో గుంపులు ఏర్పడకుండా చూడాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు తావివ్వకుండా శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తేదీలను కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లు సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): మున్సిపాలిటీ ఎన్నికలను సమర్ధవంతంగా, శాంతియుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు సిద్దంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని తెలిపారు,మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రామకృష్ణరావు, రాష్ట్ర డి.జి.పి. శ్రీ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలలు, మున్సిపల్ కమీషనర్లతో మున్సిపాలటి ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో 116 మున్సిపాలటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణలకు సన్నద్దంగా ఉండాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన క్షణం నుంచే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట అమల్లోకి వస్తుందని తెలిపారు, అలాగే ఎన్నికల నియమ నిబంధలకు అనుగుణంగా వ్యవహరించి, ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, పోలింగ్ బూతులలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీలలో ఎలాంటి పొరపాట్లు జరుగ కుండా చూడాలని అన్నారు, అలాగే ఎన్నికల ప్రక్రియలో వెబ్‌కాస్టింగ్‌కు ఏర్పాటకు అవసరమైన కార్యచరణ ప్రణాళికలను సిద్దంగా చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల విజయవంతంగా నిర్వహి ంచారని, అలాగే మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమా వళిని సమర్థవంతంగా అమలు చేయలన్నారు. విదుల్లో ఎలాంటి




అలసత్వానికి తావు లేకుండా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు, ఎన్నికల విధుల్లో తగినంత సిబ్బందిని నియమిస్తామని అన్నారు. వీసి లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, ఎస్పీ అక్షాంశు యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అడిషనల్ డి సి పి లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత రావు, మున్సిపల్ కమీషనర్ల తో మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కి అనుగుణంగా ఎన్నికలను నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీవోలు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



గద్వాల జనవరి 28(విజన్ ఆంధ్ర): మున్సిపాలిటీ ఎన్నికల్లో నోడల్ అధికారులకు కేటాయించిన బాధ్యతలు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. బుధవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నోడల్ అధికారులకు వివిధ బాధ్యతల నిర్వహణపై కలెక్టర్ తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నోడల్ అధికారి తమకు కేటాయించిన బాధ్యతలపై పూర్తి అవగాహనతో సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు,ఎన్నికల ఖర్చుల లెక్కల పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్ పేపర్ల నిర్వహణ తదితర అంశాలను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఎన్నికల విధుల్లో అత్యధికంగా విద్యాశాఖ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నందున మ్యాన్ పవర్ నిర్వహణ బాధ్యతలు విద్యాశాఖ అధికారులు చూసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని,బ్యాలెట్ విధానాలపై పూర్తి అవగాహన కల్పించాలని శిక్షణ అధికారికి తెలిపారు.బ్యాలెట్ బాక్సుల నిర్వహణ పక్కాగా చేయాలని డీ.ఎల్.పి.ఓ కు ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది,బ్యాలెట్ బాక్సులు , ఎన్నికల సామగ్రి రవాణా సజావుగా జరిగేలా వాహనాల కేటాయింపు చేయాలని రవాణా శాఖ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన మెటీరియల్ మేనేజ్?మెంట్, భద్రత,పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ముద్రణ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. రిపోర్ట్?లు , రిటర్న్?లను సకాలంలో సమర్పించాలని డీపీఎంకు ఆదేశించారు.ఎన్నికల హెల్ప్?లైన్ నిర్వహణతో పాటు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి శాఖకు ఆదేశించారు.జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చేందుకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,జడ్పి డిప్యూటీ సీఈఓ నాగేంద్రం,నోడల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం గూడలో ఇండ్లను తొలగించిన అటవీ సిబ్బంది

జన్నారం, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : గడ్డం గూడలో గిరిజనులు వేసిన గుడిసెలను అటవీశాఖ అధికారులు తొలగించారు. కవ్వాల్ పులుల సంర క్షణ కేంద్రం పరిధిలోని జన్నారం రేంజ్ లోని కంపా ర్టెంట్ 308 చెందిన గడ్డంగూడలో గిరిజనుల అక్ర మంగా వేసిన 16 గుడిసెలను బుధవారం రోజున అటవీశాఖ అధికారులు జేసిబిల సహాయంతో తొ లగించారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ రామ్మోహన్ మాట్లాడుతూ గడ్డంగూడలో అటవీశాఖ స్థలంలో గిరిజనులు అక్రమంగా 16 గుడిసెలను వేసుకొని ఆక్రమించారని వాటిని తొలగించడం జరిగిందని ఆక్రమణకు పాల్పడిన 16 మందిలో ముగ్గురు నిం ధితులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని అదేవిధంగా మిగిలిన 13 మందిపై అరెస్టు వారెంట్లు జారీ చేయడం జరి గిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఎవరు అతిక్రమించిన చట్టప్రకారం చర్యలు తప్ప వని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎండిడికేవై తో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి

### కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే

గద్వాల జనవరి 28(విజన్ ఆంధ్ర): పిఎండిడికేవై( ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన) తో వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పిఎండిడికేవై కు జోగులాంబ గద్వాల జిల్లా ఎంపికైన నేపథ్యంలో పథకం అమలుపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కేంద్ర వ్యవసాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ కాంత్ దూబే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలు పండించడమే కాక అనుబంధ రంగాలైన మత్స్య, పాడి పరిశ్రమ, తదితర రంగాల్లో కూడా రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు కావాల్సిన సహాయ సహకారాలను పిఎండిడికేవై ద్వారా అందించాలన్నారు. జిల్లాలో బీచుపల్లి వద్ద ఆయిల్ మిల్లు కూడా ఉండడంతో ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ద్వారా లబ్ధి పొందేలా అవసరమైన శిక్షణ రైతులకు ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో రాణించాలంటే కృషి విజ్ఞాన కేంద్రం వంటి శిక్షణ సంస్థలు రైతులకు అవసరమైన ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాబార్డ్, ఇతర బ్యాంకింగ్ రంగాలు ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీ రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేస్తుండడంతో అర్హులైన అన్నదాతలందరూ వాటిని సద్వినియోగం చేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల కింద నీటిపారుదల పుష్కలంగా ఉండడంతో వ్యవసాయంతో పాటు చేపల



పెంపకానికి ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ, అనుబంధ రంగాల ప్రగతికి ఇప్పటికే వివిధ పథకాలను ప్రవేశపెట్టినందున వాటిని సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందన్నారు. జిల్లాలోని రైతులు పీఎండీడీకే వై తో ఆర్థికంగా లబ్ధి పొందేలా పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిఎఓ సక్రియ నాయక్, సంగీత లక్ష్మి, ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఎల్డిఎం శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారిని షకీలా భాను, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త రాజేంద్ర కుమార్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం షణ్ముఖ చారి, ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

**ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం**

**భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం : రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

సంగారెడ్డి జిల్లా, జనవరి 28 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) :స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్‌రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు. అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్ధనూర్‌లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో కొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకుఅవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్‌ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని , అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పటాన్‌చెరు పారిశ్రామిక హబ్‌గా మారిందని చెప్పారు. ముఖ్య మంత్రి దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు & స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్?చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి , రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జమియత్ ఉల్మా కార్యాలయాన్ని ప్రారంభించిన కంది శ్రీనివాస రెడ్డి




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రజలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని బొక్కలగూడ లో నూతనంగా నిర్మించిన జమియత్ ఉల్మా ఎ హింద్ కార్యాలయ భవనాన్ని ఆయన సంస్థ స్టేట్ జనరల్ సెక్రటరీ హాఫీజ్ పీర్ ఖలిఖ్ అహ్మద్ సాబిర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు.పట్టణంలోని స్ట్రీట్ వెండర్స్ సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు ముఫ్తి ఇలియాస్ , ముసద్దిఖుల్ ఖాస్మీ ,జమియత్ ఉల్మా ఎ హింద్ జిల్లా అధ్యక్షుడు అబూబకర్, మంజూర్ అహ్మద్ , షేక్ అహ్మద్ ,మౌలానా అస్లాం మౌలానా అబ్దుల్ అజీజ్ , మాజీ మున్సినల్ వైస్ చైస్ చైర్మన్ జహీర్ రంజానీ , పత్తి ముజ్జు, జిల్లా ఖాజీ నదీముద్దీన్, సాజిద్ ఖాన్, సయ్యద్ అన్సార్ జమియత్ ఉల్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఎన్నికలకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని వేగంగా, పారదర్శకంగా మీడియాకు అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.బుధవారం కలెక్టరేట్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తం నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిగేలా మీడియా సెంటర్ కీలక భూమిక పోషిస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థుల వివరాలు, నామినేషన్లు, పోలింగ్ సరళి, ఓట్ల లెక్కింపు తదితర ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అన్ని అధికారిక సమాచారం ఈ సెంటర్ ద్వారా మీడియాకు అందజేస్తామని తెలిపారు. డీపీఆర్ఓ విష్ణువర్ధన్ మీడియా సెంటర్ నిర్వహణకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, సాధారణ ఎన్నికల పరిశీలకులు డి. హనుమంత్ నాయక్, వ్యయ పరిశీలకురాలు ఎల్. విజయ, మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**11 వార్డు రాంనగర్ నుండి పెద్ద సంఖ్యలో చేరికలు**

**కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని విజ్ఞప్తి**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (విజన్ ఆంధ్ర) మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఆయన క్యాంపు ఆఫీసు ప్రజాసేవాభవన్ లో జరిగిన చేరికల కార్య క్రమానికి ఆయన హాజరయ్యారు. 11వ వార్డు నుండి రాజరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి కంది శ్రీనివాస రెడ్డి పార్టీలోకి స్వాగతించారు. మున్సిపల్ ఎన్నికల ముంగిట పార్టీలోకి చేరికలు జరగడం మంచి పరిణామమన్నారు. ఇంత మంది చేరికతో పార్టీ మరింత బలోపేతమయ్యిందన్నారు.. 40 వార్డుల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ప్రతిపక్షాలకు తెలియచేయాలన్నారు.ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నామని అదే ఊపుతో రెట్టించిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పని చేద్దామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్న బియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు. మరొక శుభవార్త అంటూ ప్రతీ మహిళకు నెలకు 2500 రూపాయల పథకం త్వరలో రాబోతుందన్నారు. సీయం రేవంత్ రెడ్డి దీనిని త్వరలో ప్రారంభించబోతున్నారంటూ చెప్పారు.అందుకే ఎన్నో మంచి పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఇంచార్జ్ ఆడె గజేందర్, ఆత్మ చైర్మన్ సంతోష్ రావు, దిగంబర్ రావు పాటిల్ , కొండా గంగాధర్ ,జాఫర్ అహ్మద్ , శ్యాంరావు, తుమ్మ ప్రకాష్, సంటెన్న, సుకేందర్ శంకర్, మంజుల ,అశోక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బోథ్‌లో ఉత్సాహంగా జిల్లా స్థాయి బాలికల క్రీడా- సాంస్కృతిక వేడుకలు ప్రారంభం



బోథ్, జనవరి 28, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బోథ్‌లోని సోషల్ వెల్ఫేర్ పాఠశాల క్రీడా ప్రాంగణం బుధవారం ఉత్సాహంతో కళకళలాడింది. జిల్లా స్థాయి బాలికల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ 2026ను జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వేడుకల ప్రారంభ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి, ఐక్యతకు ప్రతీకగా ఆకాశంలోకి హైడ్రోజన్ బెలూన్లను ఎగురవేయడంతో క్రీడాకారిణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ, ఈ ప్రాంతానికి చెందిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి విద్యార్థిని క్రీడా స్ఫూర్తితో పాల్గొని తన ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుతో పాటు క్రీడలు మానసిక, శారీరక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే గుణం, లక్ష్య సాధనకు కష్టపడే తత్వం క్రీడల ద్వారానే అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని బాలికలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ఈ పోటీలను తమ ప్రతిభను చాటుకునే మంచి అవకాశంగా మలచుకోవాలని ఆకాంక్షించారు. సంక్షేమ పాఠశాలల విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, క్రీడల్లో గెలుపోటములకంటే భాగస్వామ్యమే ముఖ్యమని తెలిపారు. జిల్లా స్థాయి బాలికల ఈ క్రీడా, సాంస్కృతిక పోటీలు మూడు రోజుల పాటు కొనసాగనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, క్రీడలు క్రమశిక్షణకు నిలువెత్తు ఉదాహరణలని అన్నారు. మైదానంలో చూపే పట్టుదల, ఆత్మవిశ్వాసం జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే శక్తిని ఇస్తుందని, బాలికలు ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను అధికారులు శాలువాలతో సన్మానించారు. అలాగే క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభించారు. పరుగు పందెంలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలను అందించారు. ప్రారంభోత్సవంలో విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి.ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారిణి నందిని, అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 28, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 సంవత్సరానికి గాను మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల 2వ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ. రాణి కుముదిని జారీ చేసిన నోటిఫికేషన్‌తో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైందని చెప్పారు. జనవరి 28 నుండి ఉదయం 10:30 గంటల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, జనవరి 30 సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. నామినేషన్ల పరిశీలన జనవరి 31న, అప్పీళ్లకు ఫిబ్రవరి 1 వరకు అవకాశం ఉందని, ఉపసంహరణకు ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 గంటల వరకు గడువు విధించామని వివరించారు. పోలింగ్ ఫిబ్రవరి 11న ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని, ఓట్ల లెక్కింపు ఫిబ్రవరి 13న చేపడతామని తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ప్రజలు ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డిపిఆర్ఓ ఇ. విష్ణువర్ధన్, మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి - కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28(విజన్ఆంధ్ర): మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. బుధవారం వమహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,సాధారణ ఎన్నికల పరిశీలకురాలు శ్రీమతి కాత్యాయని దేవి తో కలిసి నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయుటకు పోటీ చేసే అభ్యర్థులకు ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో చెక్ లిస్ట్ స్పష్టంగా తెలిసేలా ప్రదర్శించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయాలని సూచించారు.ఫ్రీ సింబల్స్‌ను ప్రదర్శించాలని సూచించారు.కలెక్టర్ నామినేషన్ల ప్రక్రియ పరిశీలనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నగర పాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో మహబూబ్ నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2K వాకథాన్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం పాలమూర్ యూనివర్సిటీ నుండి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ వరకు మహబూబ్‌నగర్ రవాణా శాఖ ఆధ్వర్యంలో 2K వాకథాన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాలమూర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చీ.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ, "రోడ్డు భద్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుని సామాజిక బాధ్యత. యువత రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండి, వాటిని ఆచరణలో పెట్టినప్పుడే ప్రమాదాలను నివారించగలుగుతాం" అని పేర్కొన్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం పోలీస్ శాఖ తరపున అదనపు ఎస్పీ చీదీ రత్నం మాట్లాడుతూ, రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం వల్ల ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపడం వంటి చర్యలు ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. ఈ 2ఖ వాకథాన్ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్ జిల్లా రవాణా అధికారి రఘు కుమార్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు, అధికారులు, ప్రజలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు...




జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం 43వ వార్డుకు చెందిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు గుమ్మల అంజయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ ఒక కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.

జగిత్యాల్ పట్టణ 18 వ వార్డుకు చెందిన ఏనుగుల భూమయ్య కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జగిత్యాల పట్టణం 36 వ వార్డ్ కు చెందిన ఆరుమూల మానస శివకుమార్ తో పాటు 50 మంది వారి బృందం బిజెపి పార్టీనీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొళ్ళెం మల్లేశం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, గంగారెడ్డి, బండారి విజయ్, తిరుపతి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల నీటిపారుదల శాఖ కార్యాలయాన్ని తనికీ చేసిన ఈఈ శ్రావణ్



జన్నారం, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : జన్నారం మండలకేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాల యాన్ని ఈఈ శ్రావణ్ తనీకి చేశారు. బుదవారం రోజున నీటిపారుదల శాఖ ఈఈ శ్రావణ్ మండల కేంద్రంలోని నీటిపారుదల కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ భూమి కబ్జా అవుతుందని కామన్ పల్లి గ్రామ ప్రాంతంలోని భూమిని కొందరు కబ్జాచేసి దర్గాలు నిర్మించి వ్యాపారాలు చేస్తున్నారని రైతులు ప్రజలు ఈఈ శ్రావణ్ కు పిర్యాదు చేశారు. దీంతో అయన దీనిపై పూర్తి విచారణ జరిపి రెవెన్యు పోలీసు శాఖల సహకారంతో నీటిపారుదల శాఖ భూ మిని కాపాడాలని మండల శాఖ అధికారులకు సూచించారు. అదేవిదంగా రెండవ పంటకు నీరు ఎక్కువగా వస్తున్నాయని ఇదికూడా చూడాలని రైతులు కోరడంతో దానిపై అయన సానుకూలంగా స్పందించారు. అయన వెంట డిఈ ఉన్నారు.

## ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూం నెంబర్ 9849906949 ఏర్పాటు : జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిథి జనవరి 28 (విజన్ ఆంధ్ర) : రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సెల్,కంప్లైంట్, ఎంసిఓసి మరియు గ్రీవెన్స్ సెల్ ను బుధవారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకాలన్ నందు కంట్రోల్ రూమ్ నెంబర్ 9849906949 ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘున పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చుని, ఈ కంట్రోల్ రూమ్ లో (24) గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని, రిజిష్టర్ ఏర్పాటు చేసి వచ్చిన పిర్యాదులను రికార్డ్ చేస్తూ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు మున్సిపల్ ఎన్నికలు-2026కు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని, జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కోరారు.

# జగిత్యాల మున్సిపాలిటీని ఎమ్మెల్యే సంజయ్ భ్రష్టు పట్టించారు..

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి ఫైర్..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగిత్యాల పట్టణ మున్సిపాలిటీ కి సంబంధించి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అవినీతి అక్రమాలతో బ్రస్ట్ పట్టించారని, జగిత్యాలను అవినీతికి కేంద్రంగా మార్చారని,ఏసీబీ దాడులు,విజిలెన్స్ విచారణ వీరి అభివృద్ధికి నిదర్శనం అని, మున్సిపల్ ఛైర్పర్సన్ సీటు ఖాళీ అయితే చట్టంలో లొసుగులు ఆసరాగా చేసుకొని,బలహీన వర్గాల హక్కులు కాజేస్తున్నారని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభించి రెండుళ్లు అవుతున్న ఎందుకు వినియోగంలోకి తీసుకురాలేదని, పదేళ్లు అధికారంలో ఉండి కూడా అభివృద్ధిని పట్టించుకోలేదని, ఉన్నది మాట్లాడితే ఉలుకెందుకని, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై మాజీ మంత్రి జీవన్ రెడ్డి మండిపడ్డారు. అలాగే విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, అజిత్ పవార్ రైతు నాయకుడని,ఆయన మృతి యావత్ సమాజానికి తీరని లోటు అని తీవ్ర దీర్ఘంతి చెందారు. గత ఐదేళ్ల మున్సిపాల పాలక మండలీ పదవి కాలంలో 16 మంది మారటం, తెలంగాణలోనే కాకుండా దేశంలో ఈ ఎక్కడ ఉండదని,కమిషనర్లు పని చేయలేదని పంపించారా అని 8మంది ఉద్యోగులు జైలు పాలు కావడం మీ పుణ్యమే అని ఆయన అన్నారు. మీరు ఎన్నుకున్న మీ పార్టీ ఛైర్పర్సన్ వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభ తో రాజీనామా చేయడం కళ్ళ ముందు జరిగిందని,బలహీన వర్గాలకు చెందిన సీట్ ఖాళీ ఐతే భర్తీ చేసే ప్రయత్నం చేయాల్సి ఉన్న ఆ దిశగా కనీసం ప్రయత్నం కూడా చేయలేదు అని అన్నారు. అసెంబ్లీ లో సవరణ అవసరం లేకుండా,కేవలం పాలన పరమైన సవరణ తో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడంతో నా వంతు బాధ్యతతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, బలహీన వర్గాలకు కేటాయించిన సీటు భర్తీ చేయించిన



అని ఆయన తెలిపారు. మీరు చట్టాలలో లొసుగులు ఆసరా చేసుకొని హక్కులు కాల్ చేశారని, వైస్ ఛైర్మన్ లేకుంటే ప్రభుత్వం నామినెట్ చేస్తుందని, ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు నిజామాబాద్ రోడ్డుకు ప్రత్యమనం అవుతుందని, రోడ్డు పక్కన ఉన్న నిరుపేదలకు కనీసం రెండు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తే ఇళ్ళు తొలగిస్తామని. చెప్పిన కనీసం ఇల్లు కేటాయించలేదని,అలాగే నేను అడ్డుకుంటున్నానని, ఆరోపినలు చేయడం హాస్యాస్పదం అని పెద్దవా చేశారు,ఎల్ ఎల్ గార్డెన్ రోడ్డు ప్రాధాన్యతను,అక్రమ నిర్మాణాలు ఆపేందుకు మార్కింగ్ చేయాలని రెండేళ్లుగా అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నానని, ఎమ్మెల్యే కొత్తగా కాలేదని, పదేళ్ల నుండి అధికారంలో ఉన్నారని, నేను ఎమ్మెల్యే గా ఉన్న కూడా అధికారులు మీ మాటే వినాలని, ఓపెన్ గా మీ పార్టీ వారు చెప్పారని,పదేళ్ల నుండి అభివృద్ధి చేస్తే ఎవరు అడ్డుకున్నారని, 100 ఫీట్ల విస్తరణకు ప్రభుత్వానికి నివేదిస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని తొక్కి తొక్కి పెట్టడం జరిగిందని, ఆయన అన్నారు. యావర్ రోడ్డు పై బస్సు వస్తె సైకిల్ వెళ్ళే పరిస్థితి లేనప్పుడు అందర్నీ ఒప్పించి, మెప్పించి 60 ఫీట్లు కు విస్తరింప చేశానని, గంజ్ రోడ్డు విస్తరించిన,మున్సిపల్ పార్కు పక్కన రోడ్డు వేశానని, యావర్ రోడ్డు పై చేపట్టిన అక్రమ నిర్మాణాలు, అనుమతులకు భిన్నం గా నిర్మించిన నిర్మాణాలు తొలగించాలని, కలెక్టర్ కు విన్నవిస్తే కమిషనర్ కు ఆదేశాలు జారీ చేసినా స్పందన లేదని, ప్రజాస్వామ్యంలో నా బాధ్యత నేను నిర్వర్తిస్తున్న అని అన్నారు. యావర్ రోడ్డు విస్తరణ చేయాలని 2024 జూన్లో సీఎం కు లిఖిత పూర్వకంగా లేఖా రాసిన సీఎం కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా నివేదిక రూపొందించి సుమారు 100 కోట్లు అవసరం అవుతాయని నివేదిక అందజేశారని,నేను 100 కోట్ల గురించి మాట్లాడితే. 60 కోట్లు తెచ్చిన అంటున్నారని,జగిత్యాల లో నిత్యం త్రాగు నీటి మా మొదటి ప్రాధాన్యత జగిత్యాల పట్టణ ప్రజలకు నిరంతరం త్రాగు నీటి సరఫరా కోసం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కి విజ్ఞప్తి చేయడం తో 2004 లో ఉమ్మడి రాష్ట్రంలో 60 కోట్ల బడ్జెట్ లో 25 కోట్లు మంజూరు చేశారని,ఫిల్టర్ బెడ్ నిర్మించడంతో ఇప్పుడు అదే వాటర్ సప్లై చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి చేయడం చట్ట సభ కు ఎంపికైన వారి బాధ్యత,రాగ ద్వేషాలకు అతీతంగా సి.ఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చేయాలని సంకల్పించారు. సీ.ఎం రేవంత్ రెడ్డి విద్యా కు ప్రాధాన్యత ఇవ్వాలని, నియోజవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం విధాన పరమైన అభివృద్ధి చేయాలని,జగిత్యాల రాష్ట్రంలో అవినీతికి మూలంగా మారిందని, ఉమ్మడి రాష్ట్రంలో కూకట్పల్లి తర్వాత జగిత్యాల లో జేఎన్టియు కలశాల, వ్యవసాయ కళాశాల, నాక్ సెంటర్, జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్లలో వెటర్నరీ కాలేజీ ఏర్పాటు చేశారు అని, ఇంటిగ్రేటెడ్ బిల్లు మీరే చెల్లించారని, గోడౌన్ మీరే నిర్మించారు. అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో బండ శంకర్, కొత్త మోహన్, కాళ్ళేపెల్లి దుర్గయ్య,గాజుల రాజేందర్, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి,మన్సూర్, నేహాల్, పిప్పరి అనిత, షేక్ చాంద్ పాషా, ధర రమేష్ బాబు,శీలం సురేందర్, చందా రాధాకృశన్, కమలొద్ది న్, గుండా మధు, నాగేంద్ర, అయ్యే రు సుధాకర్ పాల్గొన్నారు.

## ఆందోల్ - జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టండి

### - సంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నరహారెడ్డి

### కాంగ్రెస్ హామీలను మళ్ళీ నమ్మి మోసపోవద్దు -మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్.



అందోల్ /సంగారెడ్డి జనవరి 28(విజన్ ఆంధ్ర ): ఆందోల్ జోగిపేట పట్టణంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఎన్నికల పర్యవేక్షకులు,సంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నరహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీల పట్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, ఇక వారి మాటలను నమ్మే పరిస్థితి లేదని వారు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ నాయకులు వస్తే ప్రజలే నిలదీయడానికి సిద్ధంగా ఉన్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, మున్సిపల్ ఎన్నికల పేరుతో కొత్త హామీలు ఇస్తున్నా ప్రజలు వాటిని నమ్మకూడదని సూచించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి, బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. అనంతరం అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. విద్యార్థులకు, స్కూటీ, విద్యాభరోసా కార్డు కింద రూ. 5,00,000/- లక్షల గ్యారెంటీ కార్డు ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని,తులం బంగారం, రూ. 2,500 పెన్షన్ వంటి అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదని అన్నారు. ఆందోల్ - జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మొదటి విడతగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన 13మంది కౌన్సిలర్ అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. మిగిలిన అభ్యర్థుల జాబితాను రేపు ప్రకటిస్తామని మీడియాకు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. గడప గడపకు బాకీ కార్డులను బిఆర్ఎస్ పార్టీ పంపిణీ చేస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా కోల్పోయిందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పట్లోళ్ళ జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యం. నారాయణ,జోగిపేట పట్టణ అధ్యక్షులు సారా శ్రీధర్, చాపల వెంకటేశం,మున్సిపల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్

### కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి దామోదర రాజనర్సింహా

### రసవత్తరంగా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికలు

అందోల్ /సంగారెడ్డి జనవరి 28(విజన్ ఆంధ్ర ):ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల ముందు పార్టీ మారుతున్న నాయకులు. బుధవారం మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ తన అనుచరులతో కలిసి సంగారెడ్డిలో తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ విడిచిపెట్టి కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ నివాసంలో మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్ కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా,కట్టుదిట్టంగా పనిచేయాలని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కష్టపడి పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని మరింత బలపరచాలని మంత్రి కాంగ్రెస్



పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి జగన్మోహన్ రెడ్డి,కృష్ణారెడ్డి,సురేందర్ గౌడ్,జి. మల్లయ్య,డాకురి వెంకటేశం,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంశలు అందుకున్న " నల్లతాచు నీడలో " నాటకం



హైదరాబాద్ జనవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : ప్రముఖ సాంస్కృతిక సంస్థ 'రసరంజని' ఆధ్వర్యంలో ప్రతి నెలా నాటకం, ప్రేక్షకుడికి వినోదం, నటుడికి ఆనందం, అదే తమ మాటగా నాటకం చూసిన ప్రేక్షకుల ప్రోత్సాహమే తమకు ఉత్సాహంగా భావిస్తూ నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా ప్రముఖ దర్శకుడు శ్రీనివాసరావు పోలుదాసు రచించి, దర్శకత్వం వహించిన "నల్లతాచు నీడలో" నాటకాన్ని వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ ఎన్టీఆర్ జిల్లా, వెలగలేరు వారి సమర్పణలో మంగళవారం సాయంత్రం రవీంద్రభారతి మెయిన్ హాల్ సైఫాబాద్, హైదరాబాద్ లో అద్భుతంగా ప్రదర్శించిన ఈ "నల్లతాచు నీడలో" నాటకానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. కక్షలు కార్పన్యాలతో నేటి యువత పక్కదారి పడుతూ, ఉజ్వలమైన తమ జీవితాలను నాశనం చేసుకుంటూ చివరికి తమను కన్న తల్లిదండ్రులకు గర్భస సోఖాన్ని అందజేస్తున్న నేపథ్యంలో రూపొందించిన ఈ నాటకాన్ని గొప్పగా కనువిప్పు కలిగించే విధంగా నాటకంలోని పాత్రధారులు ప్రదర్శించి అందరి ప్రశంసలను అందుకున్నారు. మంచి సందేశాత్మక నాటకాన్ని అందించినందుకు దర్శకుడు దర్శకుడు శ్రీనివాసరావు పోలుదాసు ను అతిథులు, రసరంజని నిర్వాహకులు ప్రశంశించి తమ శుభాభినందనలను తెలిపారు.

## కన్నుల పండుగగా సాగిన 'మా తుఝే సలాం ' గ్రాండ్ ఫినాలే







హైదరాబాద్ జనవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ "వైడిఐ ఈవెంట్స్ అండ్ మ్యారేజస్" మన భారతీయ సైనికులకు, తెలంగాణ పోలీసులకు నివాళి అర్పిస్తూ "మా తుఝే సలాం" పేరిట ఏర్పాటు చేసిన హైదరాబాద్ అతిపెద్ద డ్యాన్స్ పోటీ 'గ్రాండ్ ఫినాలే' కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. కింగ్ కోటి భారతి విద్యా భవన్ లో శనివారంనాడు నిర్వహించిన ఈ నృత్య పోటీల కార్యక్రమంలో దేశభక్తి ఉట్టిపడేలా ప్రతిభావంతమైన పేట్రియాటిక్ పాటలపై నృత్య ప్రదర్శనలను చిన్నారులు ఎంతో జోష్తో చేసి, దేశభక్తి భావనను వాతావరణాన్ని ఇనుమడింపజేశారు. ప్రేక్షకుల హృదయాలను దోచుకున్నారు. నేత్రపర్వంగా సాగిన ఈ 'మా తుఝే సలాం ' కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రముఖ డాన్సర్, ఈవెంట్ మేనేజర్లు యష్ జోషి, ఆంచల్ జోషి నేతృత్వంలో ప్రతిభావంతంగా నిర్వహించగా, ఈ నృత్య పోటీలకు జడ్జెస్ గా ప్రఖ్యాత డాన్సర్, కింగ్ ఆఫ్ రియాలిటీ షోస్ సంకేత్ గాంకర్,నటి మధులాగ్న దాస్, సీనియర్ కథక్ నృత్య అధ్యాపకుడు రవీందర్ రాజు వ్యవహరించారు. దేశభక్తి భావన పెంపొందించేలా, పేట్రియాటిక్ పాటలను ఎంచుకుని అందుకు అనుగుణంగా నృత్యాలను చేసిన చిన్నారులు అందరి అలరిస్తూ, ప్రశంసలను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా ఏవిఎస్ఎం, ఎస్ఎం (రిటైర్డ్), సందీప్ సాండిల్య ఐపిఎస్ డైరెక్టర్ ఈగిల్ ఫోర్స్ టిఏ, అనిరుధ్ గుప్తా అధ్యక్షుడు అగర్వాల్ సమాజ్ హైదరాబాద్-టిఎస్,
డా. అజయ్ కుమార్ అగర్వాల్ సామాజిక కార్యకర్త, అమృత్ కుమార్ జైన్ సామాజిక కార్యకర్త, అరుణ్ దకోటియా ఛైర్మన్ - పహాడి శ్యామ్ మందిర్, రాజేష్ గోయల్ సామాజిక కార్యకర్త, వేద్ ప్రకాష్ జోషి మాజీ అధ్యక్షుడు విప్ర సేవా సంఘ్, పురుషోత్తం ఛైర్మన్ వేద్ ఫ్యాన్, కశ్యప్ రిన్వాస్ సామాజిక కార్యకర్త, సోంగేష్ అగర్వాల్ పోక్ థియేటర్ క్లబ్, పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్న చిన్నారులను అభినందించారు. కనుముందు చేసిన ఈ 'మా తుఝే సలాం ' కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన వారికి ప్రశంసా పత్రాలను నగదు బహుమతులను జడ్జెస్ అందజేసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ అతిపెద్ద డ్యాన్స్ పోటీని గొప్పగా కార్యక్రమ నిర్వాహకులు యష్ జోషి, ఆంచల్ జోషి లు నిర్వహించినందుకు, తమని కూడా కార్యక్రమంలో భాగస్వాములను చేసినందుకు అతిథులు వారిని ప్రశంశించి, శుభాభినందనలు తెలిపారు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర) : పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహణ .2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ), సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు



నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, మ్యాన్ పవర్ మ్యానేజ్మెంట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి, పిడి హౌసింగ్ చాంప్లా నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

### అదనపు ఎస్పీ (DAR) ఎండి రియాజ్ హూల్ హాక్

నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 28 విజన్ ఆంధ్ర : జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్లి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ముఖ్య లక్ష్యంతో ట్రాఫిక్ నోడల్ అధికారి ఎండి రియాజ్ హూల్ హాక్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం నారాయణపేట జిల్లా కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రమాదాలకు కారణమవుతున్న ఓవర్ స్పీడ్ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకునే దిశగా జిల్లా కేంద్రంలోని పలు ప్రధాన రహదారులు, జంక్షన్లను పరిశీలించారు. ఓవర్ స్పీడ్ వాహనాలను అడ్డుకట్ట వేసేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాల్సిన చోట్లను గుర్తించడం జరిగింది. ఈ వివరాలను జిల్లా ఎస్పీ గారు, జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరుగుతాది అని అదనపు ఎస్పీ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని, ముఖ్యంగా హోటళ్ల ముందు, వివిధ బ్యాంకుల ముందు, షాపుల సమీపంలో రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల రోడ్డు ప్రమాదాల పెరుగుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత బ్యాంక్ మేనేజర్లకు, హోటల్ యజమానులకు, షాపుల యజమానులకు స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా సెక్యూరిటీ సిబ్బందిని నియమించి, వాహనాల పార్కింగ్ రోడ్లపై జరగకుండా, కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే జరిగేలా చూడాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరింత పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. అదనపు ఎస్పీ తో పాటు ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణచైతన్య, =ూా మెంబర్ పోషల్ రాజేష్ ఉన్నారు.

## ఎన్నికల నియమవళి పక్కాగా అమలు చేయాలి...

### నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలి..

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరుగుతోందా, లేదా అనే విషయాన్ని స్వయంగా పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని,అధికారులను ఆదేశించారు. అన్ని నామినేషన్ కేంద్రాల వద్ద అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉండేల చూసుకోవాలని ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మెట్ పల్లి ఆర్డీఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రాలను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్




జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల,పట్టణాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, పలు పోలింగ్ కేంద్రాల ను అదనపు ఎస్పి అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపీఎస్ పరిశీలించారు. అక్కడ కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియ, నిర్వహణ తీరు, భద్రతా ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తులను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. అదనపు ఎస్పీ వెంట డిఎస్పి రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్ ,ఎస్.ఐ చిరంజీవి, సుధీర్ ఉన్నారు.

## కామారెడ్డి జిల్లాలో బాధితుల ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా లో బాధితుల ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన కామారెడ్డి పోలీసులు.విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్' విధానాన్ని సమర్ధవంతంగా అమలు,మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు సేవలే ఈ 'విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్' విధానం జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రజలకు మరింత సులభమైన, వేగవంతమైన, బాధిత కేంద్రిత సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టిన 'విక్టిమ్/సిటిజన్ సెంట్రిక్ పోలీసింగ్ విధానం'ను కామారెడ్డి జిల్లా పోలీసులు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారు. ఈ విధానం కింద ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న బాధితుల వద్దకే వెళ్లి ఇంటి వద్దే దరఖాస్తు స్వీకరణ, ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరుగుతోంది. ఈ విధానములో బాగముగానే బుధవారం జిల్లాలో చోటు చేసుకున్న పలు ఘటనల్లో పోలీసులు సకాలంలో స్పందించి బాధితుల వద్దే ఫిర్యాదు స్వీకరించి 3 కేసులు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

కేసుల వివరాలు : 1) గాంధారిపోలీస్ స్టేషన్ పరిధిలో మేకల దొంగతనం కేసు.గాంధారి మండలం హేమ్లా నాయక్ తండకు చెందిన కాంసోత్ మోహన్ తన 14 మేకలను రాత్రి ఇంటి పక్కనున్న కొట్టంలో ఉంచగా, ఉదయం లేచి చూసేసరికి ఆరు మేకలు కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తులు మేకలను దొంగిలించారని గ్రామ సర్పంచ్ రాట్ల సురేష్ ద్వారా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న వెంటనే గాంధారి ఎస్సై ఆంజనేయులు సంఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడి వద్దే ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి



ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు. పోలీసులు సకాలంలో స్పందించి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై బాధితుడు హర్షం వ్యక్తం చేశారు.

2) దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ కేసు దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న బీసు రుకుం బాయి (62) మరియు ఆమె భర్త కిష్టయ్యల ఇంట్లో రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో ముగ్గురు గుర్తుతెలియని దొంగలు చొరబడి, కత్తులతో బెదిరించి రుకుం బాయి చెవుల్లోని బంగారు కమ్మలను దోచుకున్నారు. ఈ సమయంలో పక్కింటి వెంకటమ్మ కేకలు వేయడంతో గ్రామస్తులు అప్రమత్తమై వెంబడించగా, గోనే రంజిత్ (తండ్రి: గంగరాజు), అన్నారం గ్రామం, రామారెడ్డి మండలానికి చెందిన ఒక దొంగను పట్టుకోగా, మిగతా ఇద్దరు పరారయ్యారు. సమాచారం అందుకున్న దోమకొండ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుల ఇంటి వద్దే ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ ప్రతులను అందజేశారు.

3) లింగంపేటపోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాద మృతి కేసు ఎక్కపల్లి సజ్జనపల్లి మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దక్కన్న మల్లేష్ మృతి చెందగా, సమాచారం అందుకున్న లింగంపేట ఎస్సై పి. దీపక్ కుమార్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. భర్త మృతి చెందడంతో తీవ్ర దుఃఖంలో ఉన్న భార్య స్వప్న వద్దకు వెళ్ళి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని అందజేశారు.

జిల్లా ఎస్పీ గారి అభినందన

ఈ సందర్భంగా గాంధారి ఎస్సై ఆంజనేయులు, దోమకొండ ఎస్సై ప్రభాకర్, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ మరియు సిబ్బందిని కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించారు.

ఈ విధానం కింద మహిళలు, చిన్నారులు, వృద్ధులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే దరఖాస్తు ఇచ్చే అవకాశం తద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, చైన్ స్నాచింగ్, రాబరీ, డెకాయిటీ, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ సేవలు అమలులో ఉంటాయని తెలిపారు. బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తి పరమైన సేవలు అందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని యస్పి పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి

### -ఎన్నికల పరిశీలకురలు కాత్యాయనీ దేవి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర ): మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకు రాలు కాత్యాయని దేవి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వి.సి సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి.జానకి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు మంగళవారం షెడ్యూల్ జారీ చేసిందని, జనవరి 28 నుండి 30 వరకు నామినేషన్ లు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేటప్పుడు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని డాక్యుమెంట్‌లు జత చేయాలని అన్నారు. మోడల్ కోడ్ పాటించాలని కోరారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ర్యాలీలు, సమా వేశాలు నిర్వహించాలని ఆమె కోరారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలు, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, వార్డు సభ్యులకు నిర్వహించే ఎన్నికల సందర్భంగా బుధవారం అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికల నోటిఫికేషన్ ప్రచురించడం జరిగిందని తెలిపారు. ఈనెల 28 నుండి 30 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని,ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన, చెల్లు బాటు నామినేషన్ లు ప్రదర్శన,ఫిబ్రవరి 1 న నామినేషన్ల తిరస్కరణ పై అప్పీల్ , ఫిబ్రవరి 3 న నామినేషన్ల ఉపసంహరణ అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఉంటుందని, ఫిబ్రవరి 13న ఉద యం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు ప్రతి మున్సిపాలిటీలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మహబూబ్ నగర్ కార్పొరేషన్ ,భూత్పూర్ ,దేవరకద్ర కు రిటర్నింగ్ అధికారులను నియమించామని, ప్రతి ఆర్ ఓ కు మూడు వార్డులు వస్తాయని ,అన్ని నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశామని, మున్సిపల్ ఎన్నికలలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం జరుగుతుందని, బ్యాలెట్ పేపర్ ముద్రణ



,ఇతర అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఖర్చు బుక్ చేయడం జరుగుతుందని, నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థితో పాటు, మరో ఇద్దరిని నామినేషన్ వేసే ఆర్ ఓ గదిలోకి అనుమతించడం జరుగుతుందని, అలాగే రెండు వాహనాలకు అనుమతి ఉంటుందని తెలిపారు. మున్సిపాలిటీలలోనామినేషన్ వేసే జనరల్ అభ్యర్థులు డిపాజిట్ కింద 2500, ఎస్సీ ఎస్టీలు 1250, మున్సిపల్ కార్పొరేషన్ లో జనరల్ అభ్యర్థులు 5000, ఎస్సీ, ఎస్టీ, బీసీలు 2500 డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి లక్ష 50 వేల వరకు, మున్సిపాలిటీ లో పోటీ చేసే అభ్యర్థులు లక్ష రూపాయల వరకు ఎన్నికలలో ఖర్చు చేసేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు. పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరణ అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటించే లోపు ఏ,బి ఫారం లు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చినందున మున్సిపాలిటీలలో బ్యానర్లు ,హోర్డింగులు, జెండాల వంటి అన్నింటిని తొలగించడం జరిగిందని ,ఎఫ్ ఎస్ టి ,ఎస్ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండే రంగంలోకి దిగాయని ,వారికి మెజిస్టిరియల్ అధికారాలు కల్పించామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఎన్నికలు జరిగే ప్రాంతాలలోనే అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల ప్రచారం సందర్భంగా పాటించాల్సిన నియమ, నిబంధనలను తెలియజేశారు. అంతేకాక , సమావేశాలు, తదితర వాటికి ముందే అనుమతి తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించకుండా సహకరించాలని కోరారు. కరపత్రాలు, పోస్టర్ల వంటివి ముద్రించే ముందే అనుమతితో పాటు ,ప్రింటర్, పబ్లిషర్ పేర్లు ప్రచురించాలన్నారు. ఫిబ్రవరి 9 వరకు ప్రచారం నిర్వహించుకోవచ్చని, ఫోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం ఉండదని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన అన్ని నియమ నిబంధనలు తూచ, తప్పకుండా పాటించాలన్నారు. జిల్లాలో భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలతో పాటు మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కలుపుకొని 2 లక్షల 19 వేల 989 మంది ఓటర్లు ఉన్నారని ,82 వార్డులు, 320 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని, పోలింగ్ రోజున 100 మీటర్ల పరిధిలో బి ఎం ఎస్ ఎస్163వ సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటర్లను ప్రలోభ పెట్టే పనులు ఎవరు చేయకూడదని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ తో పాటు,మైక్రో అబ్జర్వర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాకు జనరల్ అబ్జర్వర్ గా ,ఐ. ఏ ఎస్ అధికారి శ్రీమతి కాత్యాయని దేవి,ఎన్నికల వ్యయ పరిశీలకులు గా శ్రీనివాస్ బాబు రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించడం జరిగిందని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అందరు సహకరించాలని కోరారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా స్థాయిలో కలెక్టర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నెంబర్ 08542 241165 కు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా నిర్వహించడంలో రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని, ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు నామినేషన్ మొదలుకొని, కౌంటింగ్ వరకు అన్ని నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని, ప్రచారానికి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, ర్యాలీలలో పాల్గొనేవారి సంఖ్య ,రూట్ ను ముందే పోలీసులకు తెలియజేయాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు నమ్మవద్దని, వ్యక్తిగత,రెచ్చ గొట్టే పోస్ట్ లు పెట్ట వద్దని, ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వహించేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్ నో డ్యూస్ సర్టిఫికెట్ త్వరగా ఇప్పించాలని కోరారు. సమావేశం లో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు

## మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం వండాలి

### జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు యస్.కె.సైదులు, ఎన్.సతీష్ కుమార్



కొత్తగూడెం టౌన్ జనవరి 28 (విజన్ ఆంధ్ర ): ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ ప్రకారమే, నాణ్యమైన ఆహారంతో విద్యార్థులకు అందించాలని జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు యస్.కె.సైదులు, ఎన్.సతీష్ కుమార్ వంట ఏజెన్సీలకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రామవరం ప్రాంతాల్లోని పాఠశాలలను వారు సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి, మెనూ ప్రకారం వంట చేయని అంశంపై ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను వివరణ కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మెనూ నిబంధనలను తప్పకుండా పాటించాలని, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన, శుభ్రమైన ఆహారం అందించాల్సిన బాధ్యత అందరిదని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలలోని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే స్వచ్ఛత 5.0 క్యాంపెయిన్లో భాగంగా ఉన్నత పాఠశాలలో డిస్పోజ్ చేసిన పనికిరాని కంప్యూటర్లు, స్క్రాప్‌కు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

## నామినేషన్ల స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలి

### జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తవ్వివకుండా అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని, ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు, అన్ని రకాల చర్యలు చేపట్టామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణపై అవగాహన ఉండాలి

### జనరల్ అబ్జర్వర్ మయంక్ మిత్తల్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి వుండాలని జనరల్ అబ్జర్వర్ మయంక్ మిత్తల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్ మయంక్ మిత్తల్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ లతో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని సెషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విధులు కేటాయించిన నోడల్ అధికారులు విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని



కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా, తమకు కేటాయించిన విధులను ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా నిర్వర్తించాలని సూచించారు. నోడల్ అధికారులందరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, పిడి మెప్మా వెంకట నారాయణ, సీపీఓ సౌమ్య, బీసీ వెల్ఫేర్ అధికారి కేషు రామ్, సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, పిడి హౌసింగ్ చాంప్లా నాయక్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, మత్స శాఖ అధికారి పూర్ణిమ, సివిల్ సప్లయ్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఆడిట్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

### నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరాలతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలి

### మున్సిపల్ ఎన్నికల కోడ్ నియమావళిని పాటించాలి

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



జగిత్యాల జిల్లా ప్రతినిధి, జనవరి28 (విజన్ ఆంధ్ర): ఎన్నికల కోడ్ నియమావళిని అందరు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో మిని సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) బి. రాజ గౌడ్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ రాతలు, వాల్‌పోస్టర్, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాలు మరియు పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరం నిబంధన పాటించాలని కోరారు. ఎన్నికలు జరుగు 5 మున్సిపాలిటీల్లో అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతి నిధులు ఎన్నికల నియమావళి పాటించాలని సూచించారు.

రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలకు లోబడి ఎన్నికల ఖర్చును వినియోగించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల ప్రచార కరపత్రాలపై తప్పనిసరిగా ప్రింటర్ల సమాచారం ఉండాలని రాజకీయ పార్టీలకు సూచించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సంహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నోడల్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, జిల్లా ఎన్నికల విభాగం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ వారికిలి నియామక పత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షులు బాలరాజు

### ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల నూతన కమిటీ ఎన్నిక



కల్లూరు జనవరి 28 ( విజన్ ఆంధ్ర ): కల్లూరు మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సభ్యులు అందర్నీ బుధవారం పట్టణంలోని మదర్ రోడ్ లో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ ఎలక్ట్రీషియన్లు పథకముడి నరసింహాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ధర్నాసి. బాలరాజు మూడు సంవత్సరాల కాలపరిమితతో గల నియామక పత్రాన్ని వారికి అందించారు. నూతన కమిటీ మండల అధ్యక్షునిగా బుర్రి. నరసింహారావు, ఉపాధ్యక్షులుగా వలసాల. సురేష్ ( సూరి), ధర్నాసి కరుణాకర్ రావులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే. మోసిన్ పాషా, సహాయ కార్యదర్శిగా ఇల్లూరి. రవి, ప్రచార కార్యదర్శిగా కన్నె కంటి. వాసు, ఉమా మహేష్ లు, కోశాధికారిగా రామడుగు. హరికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా జూపూడి. జయరాజు, గౌరవ సలహాదారులుగా మీర్జా కమల్షా బేగ్, పి. నరసింహ చారి , సంపసాల శ్రీనివాసరావు లు తోపాటుగా మరి కొందరిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ డీలర్ రాము, బోబోలు లక్ష్మణరావు. పెద్ద బోయిన నారాయణరావు, హీరో హోండా షోరూం రాము, శ్రీనివాస చారి, కృష్ణమాచారి, మేము చార్లెస్, అప్పారావు బాలాజీ శేఖర్ రాజేష్ పలువురు ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

## శ్రీ నరనారాయణ స్వామి దేవస్థానం 41వ వార్షికోత్సవ వేడుకలు

జన్నారం , జనవరి 28 (విజన్ ఆంధ్ర) : ఈ నెల 31వ తేదీ నుండి శ్రీ నరనారాయణ స్వామి దేవ స్థానం 41వ వార్షికోత్సవం వేడుకలు నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. జన్నా రం మండలంలోని కలమడుగు గ్రామంలో ఉన్న శ్రీ నరనారాయణ స్వామి దేవస్థానం 41 వ వార్షికోత్స వ వేడుకలలో భాగంగా ఈనెల 31 నుండి ఫిబ్రవరి 2 వరకు జాతర నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటి తెలిపారు. 31 శనివారం రోజున సాముహిక కుంకుమార్చన 1 ఆదివారం రోజున గీతా హవనం అన్నప్రసాద వితరణ 2 సోమవారం రోజున రథోత్సవం అగ్గిమల్లన్న బోనాలు అగ్నిగుం డాలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలి పారు .ఆలయ పురోహితులు కాకేర నర్సయ్య కాకే ర రాజనరేంద్ర శర్మల అద్వర్యంలో కార్యక్రమాలు జరుగుతాయని జాతరకు వచ్చే భక్తులకు ఎటువం టి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ కమిటి అ ద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు పెద్దసంఖ్యలో ఈ జాతరకు హాజరై ఆ భగవంతుని ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

## కలెక్టర్ ను కలిసిన ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్ సునీల్ యాదవ్




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర): ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్,సికింద్రాబాద్ డైరెక్టర్ కల్నల్ సునీల్ యాదవ్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు,ఒకేషనల్ కోర్స్ విద్యార్థులకు ఆర్మీ లో ఉద్యోగ అవకాశాలు, ఏ విధంగా ఆర్మీ ర్యాలీ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది తదితర విషయాలపై అవగాహన కలిగించారు. తర్వాత జిల్లా కేంద్రంలో మౌలిక వసతులు,ర్యాలీ నిర్వహణకు గల అవకాశాలపై వివిధ ప్రదేశాలను పరిశీలించారు. సమావేశంలో జిల్లా క్రీడలు,యువజన అధికారి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం...

మేడిపల్లి,జనవరి 28( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : నేడు చిలుకానగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో ఆర్ఎన్ఎస్ ఫీడర్ నిర్వహణా పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చిలుకానగర్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాయి నగర్,ఆర్ఎన్ఎస్ రాయల్ మెడోస్,ఆర్ఎన్ఎస్ ఫేజ్--3,ఆర్ఎన్ఎస్ డ్రీమ్ హోమ్స్,అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ,పద్మావతి కాలనీ,అంజయ్య ఎన్‌క్లేవ్,టెలిఫోన్ కాలనీ, రాజలింగం కాలనీ ఫేజ్-1,ఏఆర్ఆర్ కాలనీ,ఎస్బిఆర్ కాలనీలలో సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు అందరూ కూడా సహకరించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా శాంతియుతంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ విద్యాచందన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిగా పారదర్శకంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడంలో జోనల్ అధికారులు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లోని ఐడిఓసి మీటింగ్ హాల్‌లో బుధవారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ( ఎఫ్ ఎస్ టి), స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్‌లు ( ఎస్ ఎస్ టి ), జోనల్ అధికారులు మరియు అకౌంటింగ్ టీమ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి జోన్ పరిధిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లపై జోనల్ అధికారులు నేరుగా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల స్థితిగతులు, ఎన్నికల సిబ్బంది నియామకం, ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని ఎలాంటి ఉల్లంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టి శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత జోనల్ అధికారులదేనని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఫిర్యాదులు అందిన వెంటనే తక్షణ స్పందన అందించాలని సూచించారు స్పష్టమైన ఆధారాలు (ఎవిడెన్స్) సేకరించిన అనంతరమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారిత నకిలీ వీడియోలు విస్తృతంగా ప్రచారంలో ఉన్నందున అధికారులు అత్యంత అప్రమత్తతతో ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఉల్లంఘనలకు సంబంధించి ఏ అంశానికి ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేయాలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ మద్యం స్వాధీనం (లిక్కర్ సీజ్‌యూర్) జరిగిన సందర్భాల్లో తప్పనిసరిగా వాటిని ఎక్సైజ్ శాఖకు అప్పగించాల్సి ఉంటుందని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకుని స్పాట్ వెరిఫికేషన్ నిర్వహించి, మొత్తం ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో ఎఫ్ ఎస్ టి బృందాలు ఎస్ ఎస్ టి బృందాలకు మార్గదర్శకత్వం అందించవచ్చని పేర్కొన్నారు. ఫిర్యాదు లేదా ఎఫ్ఐఆర్‌ను 24 గంటల్లోపు సంబంధిత న్యాయస్థానంలో సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళల హ్యాండ్‌బ్యాగ్‌ల తనిఖీని మహిళా అధికారులు మాత్రమే నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు మరియు అకౌంటింగ్ టీమ్ సభ్యులు తమ తమ విధులు, బాధ్యతలు మరియు అనుసరించాల్సిన విధివిధానాలపై వివరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు అడిగిన సందేహాలకు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయికృష్ణ స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ రాజశేఖర్ ఎంపీడీవోలు శ్రీనివాస్ సునీల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుదాం

### టిఆర్ఎల్‌డి 29వ డివిజన్ అభ్యర్థిగా చదలవాడ సూరి

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర ): కొత్తగూడెం పట్టణం 29వ డివిజన్ కు చెందిన చదలవాడ సూరి 20 కుటుంబాలతో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీలో చేరారు. వారికి జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ఉద్యమంలో 2012 నుంచి 2014 వరకు టిఆర్ఎల్‌డి కీలక పాత్ర పోషించిందని అన్నారు. నాటి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసారు. కార్పొరేషన్ పరిధిలో టిఆర్ఎల్‌డి పార్టీని మళ్లీ బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు పూర్తి వ్యతిరేకత వచ్చిందన్న ఆయన కాంగ్రెస్ తో ఉన్న అనుబంధం వల్ల స్థానిక ఎమ్మెల్యే ప్రజల పక్షాన ప్రశ్నించలేని పరిస్థితి వచ్చిందని కొత్తగూడెంలో ఏర్పడిన రాజకీయ శూన్యతను తమ పార్టీ భర్తీ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు, నిరుద్యోగులు, యువత సమస్యలు, సామాజిక న్యాయం కోసం పార్టీ పోరాడుతుందన్నారు. పార్టీలో చేరిన వారిలో మాచర్ల అనిల్, శ్రీను, సామ్యూల్, భువనేష్, మల్లేష్, నాగయ్య, రాజేష్, ఎం రమేష్, నాగేంద్రబాబుతదితరులు ఉన్నారు. జిల్లా కార్యదర్శి మూడ్ వీరన్న అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ గుగులోత్ పృథ్వి, సోషల్ మీడియా ఇంచార్జి కాకటి శ్రీకాంత్, మైనారీ సెల్ ప్రెసిడెంట్ కప్పల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## టి జి ఐపాస్ అనుమతులను నిర్దేశిత గడువులోగా మంజూరు చేయాలి

### కలెక్టర్ విజయేందిర బోయి

### జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో, జిల్లా కలెక్టర్ ఆదేశం.



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర ): జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వి.సి హల్ లో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు. టి ప్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాల వారికి ఇద్దరికీ ట్రాన్స్‌పోర్ట్ సెక్టర్ కింద రెండు ట్రాక్టర్లు, షెడ్యూల్డ్ తెగల వారికి ముగ్గురికి ట్రాక్టర్ అండ్ ట్రైలర్స్ , ఇద్దరికి గూడ్స్ వాహనాలకు, పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ లో ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో కనీస సదుపాయాలు సంబంధించి చిన్న చిన్న పనులు ఉంటే చేయాలని టి.జి. ఐ. ఐ.సి జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ యం యాదయ్య , టి.జి.ఐ.ఐ.సి. టి డి జెడ్ ఎం.వి.వి.సుబ్బారావు, జిల్లా రవాణా శాఖ అధికారి రఘు కుమార్, పర్యావరణ ఇంజనీర్ సురేష్, సంబంధిత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 8వ వార్డు బరిలో బిజెపి అభ్యర్థి


### మద్గుల్ చిట్టంపల్లి, టేకుల్ బీడ్ తండా మేడిపల్లి సువాని ముదిరాజ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 28 ( విజన్ ఆంధ్ర ) : వార్డు అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని 8వ వార్డు బిజెపి అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్ అన్నారు. 8వ వార్డుకు సంబంధించిన మద్గుల్ చిట్టంపల్లి టేకుల్ బీడ్ తండా గ్రామాలలో ఏ సమస్యలు ఉన్నా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి మేడిపల్లి సువాని ముదిరాజ్ విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. గత ప్రభుత్వ కాలంలో 8వ వార్డుకు సంబంధించిన ఏ సమస్యలను కూడా పరిష్కరించలేకపోయారని ఆయన ధ్వజమెత్తారు. నన్ను మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపిస్తే వార్డు అభివృద్ధికి రాత్రింబగళ్లు కృషి చేస్తానని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి ఏ సంక్షేమ పథకాలు వచ్చిన అర్హులైన పేదవారికి అందజేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టడానికి తొలి ప్రాధాన్యత అంశంగా భావించి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### ఎన్నికల సాదారణ పరిశీలకులు జి. రవి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 28 ( విజన్ ఆంధ్ర ) : 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి వుండాలని ఎన్నికల సాదారణ పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జనరల్ అబ్జర్వర్ రవి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , అదనపు కలెక్టర్ లతో కలిసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాదారణ పరిశీలకులు మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యుల్ విడుదల అయినందున ఎన్నికల నియమ నిభందనలు పాటించాలని, విధుల పట్ల నిబద్ధతతో పనిచేయాలని, జిల్లా లో వికారాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ నాలుగు మున్సిపాలిటీ లలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించ బడునని, ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని, అదేవిధంగా, పట్టణ పరిధిలో ఎన్నికల నియమావళిని అనుసరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, ఎక్కడ ఎలాంటి పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన పనులు ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాల మేరకు పూర్తి చేయాలన్నారు. అన్ని సెషన్లకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలింగ్ రోజు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు పకడ్బందీగా చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని గుర్తించి, శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విధులు కేటాయించిన నోడల్ అధికారులు విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రతేక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నోడల్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తూ క్షేత్రస్థాయి నుంచి పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధులలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా, తమకు కేటాయించిన విధులను ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వ కుండ నిర్వర్తించాలని సూచించారు. నోడల్ అధికారులందరు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిపిఓ జయసుధ, డి ఇ ఓ రేణుకా దేవి, పిడి మెప్మా వెంకట నారాయణ, సీపీఓ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, ఆర్ టి ఏ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ,సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ వారికి నియామక పత్రం అందిస్తున్న జిల్లా అధ్యక్షులు బాలరాజు

### ప్రైవేట్ ఎలక్ట్రిషన్ల నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు జనవరి 28 ( విజన్ ఆంధ్ర ): కల్లూరు మండల ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఈ కమిటీ సభ్యులు అందర్నీ బుధవారం పట్టణంలోని మదర్ రోడ్ లో గల ఇమేజ్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ ఎలక్ట్రీషియన్లు పథకముడి నరసింహాచారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు ధర్నాసి. బాలరాజు మూడు సంవత్సరాల కాలపరిమితతో గల నియామక పత్రాన్ని వారికి అందించారు. నూతన కమిటీ మండల అధ్యక్షునిగా బుర్రి. నరసింహారావు, ఉపాధ్యక్షులుగా వలసాల. సురేష్ ( సూరి), ధర్నాసి కరుణాకర్ రావులు, ప్రధాన కార్యదర్శిగా ఎస్కే. మోసిన్ పాషా, సహాయ కార్యదర్శిగా ఇల్లూరి. రవి, ప్రచార కార్యదర్శిగా కన్నె కంటి. వాసు, ఉమా మహేష్ లు, కోశాధికారిగా రామడుగు. హరికృష్ణ, గౌరవ అధ్యక్షులుగా జూపూడి. జయరాజు, గౌరవ సలహాదారులుగా మీర్జా కమల్షా బేగ్, పి. నరసింహ చారి , సంపసాల శ్రీనివాసరావు లు తోపాటుగా మరి కొందరిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ డీలర్ రాము, బోబోలు లక్ష్మణరావు. పెద్ద బోయిన నారాయణరావు, హీరో హోండా షోరూం రాము, శ్రీనివాస చారి, కృష్ణమాచారి, మేము చార్లెస్, అప్పారావు బాలాజీ శేఖర్ రాజేష్ పలువురు ఎలక్ట్రిషన్లు పాల్గొన్నారు.

## హుజురాబాద్, జమ్మికుంటలలో ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు. నామినేషన్ కేంద్రాలు: హుజురాబాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్‌లు & కౌంటింగ్ కేంద్రాలు: హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ మరియు పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతా సూచనలు: ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ పర్యటనలో సిపితో పాటు ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కొరత పై. ఎం ఈ ఓ. కి వినతి

### ఉర్సు శివ శంకర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర) :17వ డివిజన్ రామవరం నాగయ్య గడ్డ ప్రాంతంలో ఉన్న గవర్నమెంట్ యు పి ఎస్ పాఠశాలలో 90 కి పైగా పిల్లలు చదువుతున్నారు ఆ పిల్లలందరికీ ఒకరే ఉపాధ్యాయులుగా ఉన్నారు, స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడ ఉన్న నాయకులు గతంలో అనేకసార్లు ఈ సమస్యపై పరిష్కారం కోసం చాలామంది అధికారుల దృష్టికి తీసుకుపోయారు. కానీ ఈ సమస్య పరిష్కారం అవ్వలేదు. ఈరోజు 17వ డివిజన్ ప్రాంత ప్రజలు వాట్సాప్ గ్రూపులో ఈ సమస్య పెట్టడం జరిగింది. అక్కడ ఉన్న స్థానికులు మరియు తెలంగాణ ఉద్యమకారులు బత్తిని రాజశేఖర్ ఈ సమస్యను కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉర్సు శివ శంకర్ కి వివరించి ఈ సమస్యకు పరిష్కారం చేయాలని కోరారు వెంటనే కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంటనే కొత్తగూడెం ఎంఈఓ ని పిలిచి వివరించి మరొక 2 టీచర్లని అపాయింట్ చేయాలని ,ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు ,ఏం ఈ ఓ వెంటనే స్పందించి పాఠశాలను తనిఖీ చేసి ఈ సమస్య ను త్వరలోనే పరిష్కరించి ఉపాధ్యాయులను అపాయింట్ చేస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ ప్రాంత ప్రజలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు సమీర్, శశి, లక్ష్మి, అబ్దుల్ మోతె కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## మొదటి రోజు 14 నామినేషన్లు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 28 (విజన్ ఆంధ్ర): కామారెడ్డి మున్సిపాలిటీ లో మొదటిరోజు 14 నామినేషన్ దాఖలయ్యాయి, కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు, బిజెపి పార్టీ నుండి రెండు, టిఆర్ఎస్ పార్టీ నుండి 5, ఇండిపెండెంట్ ఒకటి మొత్తం 14 నామినేషన్ వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ నుండి ఆరు నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 15,22,23,24,39,41, బిజెపి పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 9,16, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నామినేషన్ వేసిన వార్డులు 5,10,25,33,34, ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ వేసిన వార్డు 9, వార్డులలో బుధవారం 14 దరఖాస్తులు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

## కేఎల్‌హెచ్ క్యాంపస్‌లో ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు



హైదరాబాద్, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : కేఎల్‌హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ జనవరి నెలలో అధ్యాపకుల సామర్థ్యవృద్ధి, విద్యార్థుల ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశ్రమకు అనుగుణమైన నైపుణ్యాల అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని పలు అకడమిక్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్. కోనేరు లక్ష్మణ్ హవీష్ తెలిపారు. బుధవారం మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఈసీఈ) విభాగం ఆధ్వర్యంలో జనవరి 27 నుంచి 31 వరకు 'ఏఐ డ్రివన్ మోడల్స్ ఫర్ ఆటోనోమౌస్ నావిగేషన్ సిస్టమ్స్' అనే ఐదు రోజుల నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్ నిర్వహించబడుతోందని తెలిపారు. ఈ వర్క్‌షాప్‌కు డి.ఎస్.టీ–ఐ–హబ్ డాట, ఐఐటి హైదరాబాద్ పూర్తి స్థాయిలో స్పాన్సర్ చేస్తుండగా, కృత్రిమ మేధస్సు ఆధారిత నావిగేషన్ ఫ్రేమ్‌వర్క్‌లు, ఆటోనమస్ సిస్టమ్స్‌పై నిపుణుల ప్రసంగాలు, హ్యాండ్స్–ఆన్ సెషన్ల ద్వారా శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల 'ఎడ్యుటైన్‌మెంట్–2026' పేరుతో నిర్వహించిన జాతీయ స్థాయి సింపోజియం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్.ముక్తేశ్వర రావు ఐఏఎస్ హాజరై ప్రసంగించినట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డా.ఎ.రామకృష్ణ మాట్లాడుతూ అదేవిధంగా, కేఎల్‌హెచ్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(సీఎస్ఈ) విభాగం జనవరి 20 నుంచి 24 వరకు 'మోడరన్ ప్రోగ్రామింగ్ శీఅ ఎమర్జింగ్ టెక్నాలజీస్' అనే ఐదు రోజుల స్టాఫ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించినట్లు చెప్పారు. ఏఐ ఆధారిత మైక్రోసాఫ్ట్ ఆఫీస్ టూల్స్, పైథాన్ ప్రోగ్రామింగ్ మరియు ఏఐ లైబ్రరీలు, వెబ్ డెవలప్‌మెంట్ మౌలికాంశాలు, డెవ్‌ఆప్స్ వర్క్‌ఫ్లోలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. విజయవంతంగా పూర్తి చేసిన సిబ్బందికి సర్టిఫికెట్లు ప్రదానం చేశామన్నారు.

## 'షీ నరేట్స్' జాతీయ కార్యక్రమానికి శ్రీకారం

**-తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మీ స్కూల్ సినీ స్టార్టప్**



హైదరాబాద్, జనవరి 28 (విజన్ ఆంధ్ర) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలగన్న బలమైన స్టార్టప్ వ్యవస్థ దిశగా భారతదేశం జనవరి నెలను జాతీయ స్టార్టప్ మాసంగా జరుపుకుంటున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ సృజనాత్మకత, ఆవిష్కరణల కేంద్రంగా ఎదుగుతున్న వేళ మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కూల్(మీస్కూల్) హైదరాబాద్‌లోని టీ–హబ్‌లో ఇంక్యుబేటర్, 10 వేల మంది బాలికల కోసం కథన శక్తిని పెంపొందించే కార్యక్రమంలో భాగంగా 'షీ నరేట్స్' అనే జాతీయ స్థాయి కార్యక్రమంలో మీస్కూల్ ఇంక్యుబేటర్‌ను ఈ ఇంక్యుబేటర్‌ను టీ–హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తాలూకా కాన్వొకేషన్‌కు అధ్యక్షతన నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు చెందిన శరత్ మారార్, సిల్లీమాంక్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ రెడ్డి సమక్షంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసీ) సీఈఓ మేరాజ్ ఫహీమ్, సహిల్ రాజ్ సుమన్(లీడ్ కమ్యూనికేషన్, టీజీఐసీ) అధికారికంగా ప్రారంభించారు. ప్రతిభ పులిజాల, సునీల్ పులిజాల స్థాపించిన మీస్కూల్, గత మూడు సంవత్సరాలుగా సినీ వ్యాపారవేత్తలను తీర్చిదిద్దుతూ అధికారిక ఇంక్యుబేటర్‌గా రూపాంతరం చెందింది. సృజనాత్మకతను వ్యాపారంతో అనుసంధానించేందుకు రూపొందించిన సినీప్రెన్యూర్ ప్రోగ్రామ్ మూడు సంవత్సరాల ప్రయాణంలో నిరంతర పరిశీలన, అభివృద్ధి, ఫలితాల ఆధారంగా విస్తరించింది. ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం కాన్వొకేషన్ కార్యక్రమం నిర్వహించారు.

## కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల పరిశీలకులు.

**- హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ జి.జితేందర్ రెడ్డి.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర) : కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల పరిశీలకులుగా నియామకమైన హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ జి.జితేందర్ రెడ్డి, ఆడిట్ పరిశీలకులుగా నియమితులైన పెద్దపల్లి జిల్లా ఆడిట్ ఆఫీసర్ ఎం.మనోహర్ లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేలతో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమయ్యారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, చొప్పదండి హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షలు జిల్లా రవాణా శాఖ అధికారి మేఘా గాంధీ



నారాయణపేట (మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 28 విజన్ ఆంధ్ర రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా భారీ వాహన డ్రైవరులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా రవాణా అధికారి మేఘా గాంధీ తెలిపారు. 2026లో భాగంగా బుధవారం 28వ రోజున భారీ వాహనాల డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్ల కోసం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రొఫెసర్ డాక్టర్ పి. రాందాస్, క్యాంప్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్, డాక్టర్ సాదిక్ మరియు వారి బృందం వచ్చి డ్రైవర్లందరికీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఏ సిబ్బంది జి. మేఘా గాంధీ డిటిఓ, సాయి తేజ రెడ్డి ఏఎంవిఐ, విద్యా సాగర్ ఏఓ, రాజేష్ ఆర్‌టిఏ సభ్యులు, సృజన్, రవి, నరహరి డిబిఏలు మరియు సాధారణ ప్రజలు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్..

**- ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం..**

**- రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి తలారి అవినాష్ కుమార్..**



టేక్మాల్ జనవరి 28: విజన్ ఆంధ్ర: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు భరోసాని అని రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో బోడ్మట్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధ్యత కుటుంబ సభ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బోడ్మట్ పల్లి గ్రామానికి చెందిన గంగమ్మల జైపాల్ భార్య ప్రమీల కు 34000/ రూపాయల చెక్కును రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉప్పు శంకరప్పతో కలిసి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అనారోగ్యంతో ఆసుపత్రి చుట్టూ తిరిగి నష్టపోయిన బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందించే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు ఎంతగానో భరోసానిస్తాయని ఆయన అన్నారు. నిరుపేదలు అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రి చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారి కుటుంబానికి సీఎం సహాయ నిధి కింద వచ్చిన చెక్కు ఎంతగానో సహాయపడుతుంద న్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు కు కృషి చేసిన బోడ్మట్ పల్లి గ్రామ సర్పంచు తలారి అవినాష్ కుమార్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పు శంకరప్ప తదితరులు ఉన్నారు.

# తల్లి తండ్రులకు ఆడపిల్ల బాధ్యత కాదు, బలము

**- అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. అవినాష్**



నారాయణపేట (మహబూబ్ నగర్)జిల్లా ప్రతినిధి జనవరి 28 విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాలకు అనుగుణంగా బుధవారం నాడు "జాతీయ బాలికా దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట వారి ఆధ్వర్యంలో నారాయణపేట లోని సఖి సెంటర్ లో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది, ఈ సదస్సుకు ముఖ్య అతిథి గా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కే. అవినాష్ హాజరయ్యారు. న్యాయ మూర్తి ఇట్టి సదస్సులో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 24న దేశం అంతటా "జాతీయ బాలికా దినోత్సవం" జరుపుకుంటున్నాం . బేటీ బచావో – బేటీ పఢావో" వంటి ప్రభుత్వ పథకాలు బాలికల రక్షణ, విద్యకు ఎంతగానో తోడ్పడుతున్నాయి. బాలికలు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం ఆడపిల్లల సాధికారత: "ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి వచ్చినట్టే" అంటామని, కానీ సమాజంలో ఇంకా వివక్ష కొనసాగుతూనే ఉందని, లింగ వివక్షత లేని వాతావరణాన్ని సృష్టించడం, బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం అందించడంపై అవగాహన పెంచడం, వారి హక్కులను కాపాడటం, మరియు బాల్య వివాహాలను అడ్డుకోవడం వంటి అంశాలపై అవగాహన కలిగించారు. ఆడపిల్లలను బాగా చదివించితే వారు వారి కుటుంబాలకు మద్దతుగా నిలబడగలరు, భవిష్యత్తులో నాయకులు, తల్లులు, మరియు సమాజంలో మార్పు తీసుకురావడానికి కీలక పాత్ర పోషిస్తారని, బాలికలకు విద్య, ఆరోగ్యం, మరియు సాధికారతను అందించడం ద్వారా, మనం వారిని స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో, మరియు సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి సిద్ధంగా ఉండేలా చేయవచ్చని తెలిపారు. దేశంలోని ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతలపై, ఆడపిల్లల హక్కుల గురించి, బాలికలకు తగిన రక్షణ, ఆరోగ్యకర వాతావరణం కలిగించేందుకు ఎలాంటి చర్యలు అందుబాటులో ఉన్నాయనే విషయాలను తెలియపరచడం జరిగినది. ఇందులో హాజరైన వక్తలు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి, బాలికల రక్షణ కోసం ఉపయోగపడే ప్రత్యేక పథకాలు, లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు అదే విధంగా 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసినచో ఉచిత న్యాయము పొందవచ్చు. ఇట్టి సమావేశానికి న్యాయమూర్తి వెంట కే. సురేష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మిపతి గౌడ్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, సఖి సెంటర్ కోఆర్డినేటర్ క్రాంతి రేఖ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కరిష్మా , చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది జి. నరసింహ, డి. నరసింహ, నరసింహ, సఖి సెంటర్ సోషల్ వర్కర్ కవిత, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో నిర్మాణ పనులను మార్చిలోపు పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**



నారాయణపేట (మహబూబ్ నగర్)జిల్లా ప్రతినిధి జనవరి 28 విజన్ ఆంధ్ర : జిల్లాలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న (సివిల్ వర్క్స్ ) నిర్మాణ పనులను మార్చి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విద్యాశాఖ, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో పాఠశాలల్లో జరుగుతున్న వివిధ నిర్మాణ పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... జిల్లాలో విద్యాశాఖలో జరుగుతున్న సివిల్ వర్క్స్ నిర్మాణ పనుల గురించి ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 11 కేజీబీలలో సమగ్ర శిక్ష నిధుల ద్వారా 2 కోట్లు మంజూరు అయ్యాయని అందులో మూడు కేజీబీవి లలో పనులు పూర్తయ్యాయని అదేవిధంగా జిల్లాలో 11 భవిత సెంటర్లలో మూడు పూర్తి అయ్యాయని, 8 భవిత సెంటర్లలో పనులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో పనులను మార్చిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ (వర్షపు నీటి నిలువ ఇంకుడు గుంతలు) పనులను ఇంకా ఎందుకు చేపట్టలేదని ఆమె అసహనం వ్యకం చేశారు. రెండు సార్లు టెండర్లు పిలిచినా ఎవరూ రాలేదని టీ.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈ ఈ తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం జిల్లాలో పాఠశాలలో శిథిలా వస్థలలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని కూల్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. మరుగు దొడ్లు లేని పాఠశాలకు గుర్తించి వాటికి డిఆర్డిఏ కు లెటర్ రాసి పంపాలని మరుగు దొడ్ల నిర్మాణ పనులను ఏంజి ఎన్ఆర్ ఈజిఎస్ పథకం ద్వారా చేయించాలని, జిల్లాలో ఎక్కడ కూడా మరుగు దొడ్లు లేని పాఠశాలలు ఉండరాదని చెప్పారు. పాఠశాలలను సందర్శించి స్థల పరిశీలన చేయాలని ఈ ఈ పి ఆర్ కు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి ద్వారా పాఠశాలలో చేస్తున్న అభివృద్ధి పనులు పూర్తయ్యాయ ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. పనులు ప్రారంభం కాని పాఠశాల వివరాలను విద్యాశాఖకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమీక్షలో కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, టి.జి.ఈ.డబ్లు ఐ.డి.సి ఈఈ రామచందర్,డి ఈ ఈ లు జబ్బార్,విలోక్, కృష్ణ రెడ్డి,ఏ ఈ లు రఘునందన్, జమీల్ లు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట ( మహబూబ్ నగర్) జిల్లా ప్రతినిధి జనవరి 28 విజన్ ఆంధ్ర : నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాల్టీ కార్యాలయంలో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 24 వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో ల మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కమిషనర్ కు సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఫ్రీ స్క్రూటినీ ఉన్నందున నామినేషన్లు తిరస్కరణ కు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని ఆర్.వో చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూడ జిల్లాలోని నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూర్ మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహరణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు.

## సిరిసిల్ల మున్సిపల్ 18 మంది అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేసింది.

**- బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ తుల ఉమ.**



ఉమ్మడి కరీంనగర్ బ్యూరో జనవరి 28 (విజన్ ఆంధ్ర) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ నియోజకవర్గ సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే 18 మంది అభ్యర్థుల పేర్లను ఖరారు చేసి తొలి జాబితా విడుదల చేసింది బిఆర్ఎస్ పార్టీ. బుధవారం సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ భవన్లో తొలి జాబితా 18 మంది పేర్లను సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ తుల ఉమా తొలి జాబితా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల టౌన్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, చీటీ నర్సింగరావు, సీనియర్ నాయకులతో కలిసి 18 మంది అభ్యర్థుల పేర్లను తొలి జాబితా కింద విడుదల చేసింది.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్లను తొందరగా పూర్తి చేయాలని బ్యాంక్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఆంధ్ర 28 జనవరి : ఎస్సీ కార్పొరేషన్ పెండింగ్ అప్లికేషన్లను త్వరగా పరిష్కరించి లబ్ధిదారులకు జీవనోపాదులు కల్పించాలని జిల్లా కలెక్టర్కెహేమావతి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా జిల్లాలో 2020–21 సంవత్సరానికి గాను నిర్దేశిత లక్ష్యాల మేరకు డైరీ ఫార్మ్స్ ఏర్పాటు మరియు ఇతర ఆర్థిక సహాయపథకాలు కొన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో బ్యాంకు రుణాలు మంజూరు అయితే జీవనోపాదులు ఏర్పాటు చేసుకోవడానికి లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని నిరుపేదలైన ఇలాంటి వారికి బ్యాంకర్లు చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆయా దరఖాస్తులలో ఎక్కువగా ఎస్బిఐ, యుబిఐ, టిజిబి లలో ఉన్నాయని బ్యాంకర్లు ఆయా దరఖాస్తులను మరొకసారి పరిశీలించి అర్హత ఉన్నవారికి రుణాలను త్వరగా మంజూరు చేయాలని అదేవిధంగా రుణాలు పొందడానికి ఏదేని కారణాలతో అర్హత లేనిచో వారికి ఆ వివరాలను తెలియజేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఇడి విజయ్ భార్గవ్, ఎల్డిఎం హరిబాబు, బ్యాంకుల రీజినల్ మేనేజర్స్, మేనేజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు

**- నలుగురికి జరిమానా, ఒకరికి జైలు శిక్ష**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 28 విజన్ ఆంధ్ర : మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో అధిక మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురు వాహనదారులు పట్టుబడ్డారు. ఈ కేసులకు సంబంధించి బుధవారం సెకండ్ క్లాస్ కోర్టు జడ్జి ఆర్.శశిధర్ ముందు ఐదుగురు వాహనదారులను హాజరుపరచగా, అందులో నలుగురికి రూ.1,000/– చొప్పున జరిమానా విధించగా, ఒక వాహనదారుడికి మూడు రోజుల జైలు శిక్ష విధించబడింది. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని, ప్రజలు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## ఎమ్మెల్యే పిఎస్ఆర్ అండదండలతో మరింత అభివృద్ధి

**- 39వ డివిజన్ లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూదరి సునీత ప్రభాకర్**



మంచిర్యాల ప్రతినిధి జనవరి 28,(విజన్ ఆంధ్ర ) : మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అండదండలతోనే 39 వ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని 39 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పుదరి సునీత ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో 39 వ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పూదరి సునీత ప్రభాకర్ నామినేషన్ వేయగా, వైద్య సరిత బలపరిచారు. ఈ సందర్భంగా సోదర సునీత ప్రభాకర్ మాట్లాడుతూ ఆదేశాల ప్రకారం వార్డులో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. 39వ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీలు తోపాటు వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. గత పదేళు ్లగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. తొలిసారి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్ గా విజయాన్ని అందించాలని ప్రజలను కోరారు. తమపై పూర్తి నమ్మకంతో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కార్పొరేషన్ ఎన్నికల్లో 39 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.